# తానా పత్రిక

Telugu Association of North America

❖ Volume - 27 ❖ Issue - 10 ❖ July 2020



# We congratulate

# TANA

## on it's
## Successful completion of
# $22^{nd}$ National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

Volume-27 Issue-10
July 2020

*

*Editor*
**Sai Brahmanandam Gorti**
Email: gorthib@gmail.com

*Associate Editors*
**Naveen Vasireddy** (India)
Email: kathanaveen@gmail.com

**Ravi Potluri** (USA)
ravicpotluri@gmail.com

*

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; president@tana.org

*Executive Vice President*
**Anjaiah Chowdary Lavu**
(770)235-2709; evp@tana.org

*Immediate Past President*
**Satish Vemana** (703)
731-8367

*Secretary*
**Ravi Potluri**
(267) 252-2496; secretary@tana.org

*Treasurer*
**Sateesh Vemuri**
(925) 989-4536; treasurer@tana.org

*Joint Secretary*
**Ashok Babu Kolla**
(270) 293-0003

*Joint Treasurer*
**Venkat Koganti**
(848) 203-2118

*Community Services Coordinator*
**Malli Vemana**
(646) 824-3349

*Cultural Services Coordinator*
**Sunil Pantra**
(248) 469-2349

*Women Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655

*International Coordinator*
**Lakshmi Devineni**
(732) 822-2493

*Sports Coordinator*
**Lokesh Naidu Konidala**
(469) 585-9064

*Councilor-at-large*
**Vinay Kumar Maddineni**
(917) 685-4383

*Chairman, Board of Directors*
**Harish Koya** (203)
521-6945

*Chairman, Foundation*
**Niranjan Srungavarapu**
(248) 342-6872

*Regional Coordinators*
**Suresh Kakarla**
Appalachian - (919) 370-0136
**Anil. C. Uppalapati**
Capital
**Sambaiah Dodda**
DFW
**Satish Chundru**
Mid-Atlantic - (717) 418-8324
**Vijay Krishna Chilmakur**
Midwest
**Koteswara Rao Kandukuri**
New England; (508) 287-5283
**Raja Kasukurthi**
New Jersey; (201) 270-8648
**Sumanth Ramsetti**
New York; (917) 399-0459
**Kiran Duggirala**
North; (732) 781-8102
**Saivinodh Thotakura**
North Central; (502) 418-2979
**Devendra R Lavu**
North West; (503) 780-7318
**Rajanikanth Kakarla**
Northern CA; (510) 509-8748
**Srinivasa R. Yalavarthi**
Ohio Valley; (732) 983-7841
**Naveen Kalagara**
Rocky Mountains; (480) 652-4455
**Sridhar Talluri**
South Central
**Kiran Gogineni**
South East; (347) 307-4457
**Murali Talluri**
South West; (512) 917-8686
**Suresh C. Kandepu**
Southern CA; (714) 623-9852






TANA Covid Relief Activities
18-26



విజయవాడలో 10000 మందికి అన్నదానం
16



తానా మదర్స్ డే
అమ్మా, నీకు వందనం!
34




తానా పితృదినోత్సవ వేడుకలు
40



TANAWorld Environment Day 2020
32

'తానా ప్రపంచ సాహిత్యవేదిక' ఆవిర్భావం
38



## ఇంకా...

Editorial ... 05
President Message ... 07
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 14

**TANA Foundation Activities**
- Mask Distribution ... 15
- విజయవాడలో అన్నదానం ... 16

**TANA Covid Relief Activities**
- Philadelphia Team Donatation ... 18
- Newyork TANA Covid Relief ... 19
- Bay Area Team Distributed Face Shields ... 20
- Lunch Meal Distribution ... 21
- Food Distribution to Police & Fire Department ... 22
- West Team Distributed Breakfast ... 23
- Face Shields to WellStar Hospital ... 25
- Dinner for Fire Fighters ... 25
- TANA Helps Needy Children ... 26
- TANA-NW Portland Provided Essentials for Homeless People ... 28
- TANA Online Chess Classes ... 30

కవితలు
- జీవలక్షణం - మౌనశ్రీ మల్లిక్ ... 44
- నాన్నా... - జయశ్రీ మువ్వా ... 45
- నాన్న సూర్యుడు - రామా చంద్రమౌళి ... 46

కథ - సందడి - పాపినేని శివశంకర్ ... 48
నెపోటిజం ఎక్కడైనా అదే ప్రాబ్లమ్ ... 56
ఓటీటీ సినిమాలా! ఓటి సినిమాలా? .
- శ్రీ అట్లూరి , జలపతి ... 59

కొసరిపాటల కొసరాజు ... 62



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులందరికీ నమస్కారం!

ఇతరులని గౌరవించడం సంస్కారం.
మనల్ని మనం నిలబెట్టుకోవడం ఆత్మగౌరవం.
రెండూ అవసరం తగినంత పాళ్లల్లో.

తెలుగువారి బావుటాని ఎర్రకోటపై ఎగురవేసి, ప్రధానమంత్రి పదవి అధిష్ఠించిన ధీరుడు.
భారతదేశానికి దిశా, దశా కల్పించిన మహనీయుడు.
తెలుగువారికి పాములపర్తి నరసింహారావు, మిగతావారికి పి.వి.

ఆయన శతజయంతి ఉత్సవాలు జరుపుతున్నారు. సంతోషకరమైన విషయం.

ఆయనొక విద్యావేత్త, బహుభాషా కోవిదుడూ. తెలుగుభాషంటే చెవికోసుకునేవాడు.

చాలా ఏళ్ల క్రితం హైద్రాబాదు పబ్లిక్ గార్డెన్స్‌లో శతావధానం జరిగింది. అందులో ప్రధానమంత్రీ ఒక పృచ్ఛకుడు. అదీ పి.వి.కి తెలుగుభాషపైనున్న మమకారానికి గుర్తు.

పి.వి.కి భారతరత్న ఇవ్వాలని అందరూ అంటున్నారు.
వజ్రాలకి రత్నంతో పనిలేదు.
ఆయన లేనప్పుడు ఎవరికోసం ఈ రత్నాలూ, కిరీటాలూ?

తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టాడు. ఇప్పుడు మనం ఆయన ఆదర్శాలని నిలబెట్టుకోవాలి.

*

ఎంతోమంది కవితలు పంపుతున్నారు, పత్రికలో ప్రచురించమని. బావున్నవి వీలు వెంబడి ప్రచురిస్తాము.

పత్రికలో ప్రచురించే సాహిత్య అంశాలపై మీ అభిప్రాయం తెలియచేయండి.

అభినందనలతో...
సాయి బ్రహ్మానందం

# Vadilal
## Ice creams

# రుచికరమైన అనుభూతి

...

Relish the most authentic Indian treats from Vadilal,
a brand with a 100-year-old legacy of
serving goodness and happiness.




Made From 100% Milk

NO EGGS.
NO PRESERVATIVES.
NO ARTIFICIAL FLAVORS.



**JAYASEKHAR TALLURI**
***President***

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, కార్యకర్తలకీ, శ్రేయోభిలాషులకీ అందరికీ నమస్కారం.

కరోనా విశ్వమారి నుండి ఇప్పుడిప్పుడే బయటపడే సూచనలు కనిపించడం లేదు. మీరందరూ కరోనా సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిబంధనలు పాటిస్తున్నారని ఆశిస్తున్నాను.

ఇలా నాలుగ్గోడల మధ్య మన ప్రపంచం బంధింపబడుతుందని ఏనాడూ ఊహించి ఉండము. కాస్తలో కాస్త తెరిపి మనం సాధించిన సాంకేతిక ప్రగతి. అందువలన అందరితో సంభాషించే అవకాశం వచ్చింది. అలాగే ఎన్నో విన్నూత్నమైన కార్యక్రమాలు చేపట్టాము.

ఫాదర్స్ డే సందర్భంగా, 'నాన్నా నీకు నమస్కారం' కార్యక్రమంలో *24* దేశాల నుండి సుమారు *800* మంది కవితల పోటీలో పాల్గొన్నారు.

అలాగే ప్రపంచ సాహిత్యవేదిక నుండి శ్రీ జె.కె. భారవి కార్యక్రమం చేశాము.

అన్నమయ్య పదం పేరిట శ్రీమతి శోభారాజ్ నిర్వహించిన సంగీత కార్యక్రమానికి శ్రీ చినజియ్యర్ స్వామి పాల్గొని ఆశీస్సులు అందజేశారు.

ఇవి కాకుండా సమ్మర్‌లో *Kids Workshop* నిర్వహణలో చెస్, రోబోటిక్స్ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. దీనికి సుమారు *4000* మంది రిజిస్టర్ అవుతున్నారు.

ఇంకా *World Yoga Day* పేరున అరుణ యోగినిగారి *8* రోజుల యోగా కార్యక్రమం, ప్రపంచ తెలుగు కల్చరల్ ఫెస్ట్‌కి *40* దేశాల నుండి సుమారు *56* ఆర్గనైజేషన్స్ పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమాలకి రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు సహకారం అందిస్తున్నాయి.

పైన చెప్పిన కార్యక్రమాలన్నీ దిగ్విజయంగా నిర్వహించడానికి ఎంతోమంది తానా సభ్యులూ, కార్యకర్తలూ కృషి చేశారు. వారందరికీ పేరుపేరునా ధన్యావాదాలు.

మీరందరూ, ముమ్ముందు జరగబోయే కార్యక్రమాలలో పాల్గొంటారని ఆశిస్తూ...

మీ
**జయ్ తాళ్లూరి**

# TANA EXECUTIVE COMMITTEE - 2019-2021



**Jayasekhar Talluri**
*President*



**Anjaiah Chowdary Lavu**
*Executive Vice President*



**Satish Vemana**
*Past President*



**Ravi Potluri**
*Secretary*



**Sateesh Vemuri**
*Treasurer*



**Ashok Babu Kolla**
*Joint Secretary*



**Venkat Koganti**
*Joint Treasurer*



**Malli Vemana**
*Cummunity Services Coordinator*



**Sunil Pantra**
*Cultural Services Coordinator*



**Sirisha Tunuguntla**
*Women Services Coordinator*



**Lakshmi Devineni**
*International Coordinator*



**Lokesh Naidu Konidala**
*Sports Coordinator*



**Vinay Kumar Maddineni**
*Councilor-at-large*



**Harish Koya**
*Chairman*
*Board of Directors*



**Niranjan Srungavarapu**
*Chairman*
*TANA Foundation*

# REGIONAL COORDINATORS


**Suresh Kakarla**
*Appalachian*


**Anil. C. Uppalapati**
*Capital*


**Sambaiah Dodda**
*DFW*


**Satish Chundru**
*Mid-Atlantic*


**Vijay Krishna Chilmakur**
*Midwest*


**Koteswara Rao Kandukuri**
*New England*


**Raja Kasukurthi**
*New Jersey*


**Sumanth Ramsetti**
*New York*


**Kiran Duggirala**
*North*


**Saivinodh Thotakura**
*North Central*


**Devendra R Lavu**
*North West*


**Rajanikanth Kakarla**
*Northern CA*


**Srinivasa R. Yalavarthi**
*Ohio Valley*


**Naveen Kalagara**
*Rocky Mountains*


**Kiran Gogineni**
*South East*


**Sridhar Talluri**
*South Central*


**Murali Talluri**
*South West*


**Suresh C. Kandepu**
*Southern CA*

# TANA BOARD OF DIRECTORS - 2019-2021



**Harish Koya**
*Chairman*



**Murali Vennam**
*Secretary*



**Jagadish Prabhala**
*Treasurer*



**Dr. Hanumaiah Bandla**
*Director*



**Srinivas Lavu**
*Director*



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*President*



**Satish Vemana**
*Ex Officio Member*
*Past President*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Executive Vice President*



**Ravi Potluri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Sateesh Vemuri**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*



**Ravi Mandalapu**
*Ex-Officio Member*
*Secretary, TANA Foundation*



**Sasikanth Vallepalli**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2019-2021


**Niranjan Srungavarapu**
*Chairman*


**Ravi Mandalapu**
*Secretary*


**Sasikanth Vallepalli**
*Treasurer*


**Hema C Kanuru**
*Joint Secretary*


**Ramakanth Koya**
*Trustee*


**Ravi Samineni**
*Trustee*


**Bhakta Balla**
*Trustee*


**Srinivas Chand Gorrepati**
*Trustee*


**Sivaram Yarlagadda**
*Trustee*


**Viswanatha Nayunipati**
*Trustee*


**Rao Yalamanchili**
*Trustee*


**Venkata R Yarlagadda**
*Trustee*


**Srikanth Polavarapu**
*Trustee*


**Suresh Puttagunta**
*Trustee*


**Jayasekhar Talluri**
*Ex-Officio, President*

# From Coast to Coast, nobody offers faster, easier access to India than Air India!







## From the East Coast

Daily non-stop service from New York (JFK) to Delhi, with continuing service to Mumbai

Daily non-stop service from Newark to Mumbai, with continuing service to Delhi

Three weekly non-stop flights from Washington, D.C. to Delhi



## From the Midwest

Daily non-stop service from Chicago to Delhi, with continuing service to Hyderabad



## From the West Coast

Nine weekly flights from San Francisco to Delhi, with continuing service to Bengaluru six times a week

## Seamless Connections from our Delhi Hub

Passengers continuing to Ahmedabad, Amritsar, Bengaluru, Chennai, Hyderabad, Kolkata and Kochi via *select* Air India flights can clear customs and immigration upon arrival at their final destination.

We also have service from Delhi and Mumbai to over 50 other cities across India and South Asia. For details, fares, and reservations, contact your travel agent, or call 800-223-7776.

एअर इंडिया
AIR INDIA

A STAR ALLIANCE MEMBER

www.airindia.in

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization · Tax ID: 36-3060732

# TANA COVID-19 Helpline

TANA is coming forward to provide accommodation to Indian students who are affected by college and university shutdown due to corona virus preventive measures.

Please contact TANA helpline

## 1-855-OUR-TANA

for anyone in need

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________

Address: ______________________________

Email Address:______________________ Phone:______________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ______________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________

Billing Address: ______________________________

CV Code: __________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

## Masks Distributions in Andhra Pradesh, India




Venkat Koganti (TANA Joint Treasure) in this difficult times of COVID-19 in guidance with TANA Foundation donated and distributed re-usable and reversible face Masks to Farmers, Gas Workers, Auto Drivers and all in Kanchikacherla, Krishna Dist., Andhra Pradesh with his brother's (Rao Koganti) help.






## విజయవాడలో నిరుపేదలకు వెంకట్ కోగంటి వితరణ

# 10000 మందికి అన్నదానం

కాలిఫోర్నియాలో ఉన్న తానా జాయింట్ ట్రెజరర్ కృష్ణా జిల్లా, కంచికచర్ల వాసి వెంకట్ కోగంటి స్వరాష్ట్రంలోని పేదలను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. కోవిడ్ 19 సంక్షోభం, లాక్‌డౌన్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న నిరుపేదలకు, వలస కార్మికులకు భోజనం అందించాలన్న నిర్ణయంతో తానా నాయకుల సహకారంతో విజయవాడలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మే 11న మొదలుపెట్టి 10 రోజులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రతిరోజు 1000 మందికి అన్నదానం చేశారు. అలంకార్ సెంటర్, రైల్వేస్టేషన్, అన్న క్యాంటీన్, బెంజ్ సర్కిల్, రామవరప్పాడు రింగ్ రోడ్డు, ఇతర చోట్ల ఈ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కరోనా కష్టకాలంలో దాదాపు




10,000 మందికి అన్నదానం చేయాలని అనుకుంటున్నట్లు వెంకట్ కోగంటి చెప్పారు. శ్రీనివాస్ వల్లూరిపల్లి, కోనేరు శ్రీకాంత్, రవి వల్లభనేనిల మద్దతుతో ఈ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. వెంకట్ కోగంటి అమృతహస్తం ఛారిటబుల్ ట్రస్ట్ కరుణశ్రీ, ఆంజనేయులు కొత్తతో కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని, వారికి తానా తరుపున ధన్యవాదాలు తెలిపారు.











తానా అధ్యక్షుడు జయ్ తాళ్ళూరి, ఫౌండేషన్ చైర్మన్ నిరంజన్ శృంగవరపు, పూర్వ అధ్యక్షులు జయరామ్ కోమటి, నాదెండ్ల గంగాధర్, సతీష్ వేమనగార్లకు, బోర్డ్ ఛైర్మన్ హరీష్ కోయ, వైస్ ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, సెక్రటరీ రవి పొట్లూరి, కోశాధికారి వేమూరి సతీష్‌గార్లకు, తానా కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు.



# TANA Philadelphia Team Donated $1000 to Phoenixville Area School




Schools are at the center of many activities in the community, The School Pantries are helping those families who struggle to make ends meet but the corona virus pandemic is shutting down schools and parents are scrambling to find ways to feed their hungry kids.

As part of TANA community support initiative, Philadelphia TANA team donated $1000 to Phoenix ville Area School District food pantry 'Phoenixville Community Education Foundation.' On June 15th TANA youth volunteers Aparna Vagvala, Ganesh Nalajula, Maanvitha Yaganti, Pranav Kantheti, Gayatri Nalajula, Kethan Mamidi handover the check to Phoenixville Area School District Supervisor Dr. Fegley at Barkley Elemen-tary playground.

This is the 3rd School pantry TANA supported Philadelphia area in last 2 months and TANA leadership conveyed wishes and thanks to kids and parents who contributed and raised the money.





# New York TANA Covid Relief



As frontline heroes in the fight against the Coronavirus, healthcare workers like doctors and nurses often sacrifice their own physical and mental well-being in order to take care of others.

Jay Talluri garu provides meals to Healthcare workers on the front lines, who are working long and hard hours at StonyBrook University Hospital, New York.

# New York Police Department - Covid Relief




On the occasion of Mother's Day and National police week, we thanked and appreciated brave heroes of Nassau country police dept in New York. On behalf of TANA Today we served lunch, masks and essentials supplies to the police staff.

Our sincere thanks to our TANA president Jay Talluri for personally coming to appreciate the Frontliners efforts.




Many thanks to our EC leadership Anjaiah Chowdary Lavu. Harish Koya, Niranjan Srungavarapu, Satish Vemana, Laxmi Devineni, Ravi Potluri for your support and guidance.

Thank you Neelima Talluri, NY RC Sumanth Ram, Kiran Parvathala, Tej Tunuguntla and NY TANA team for joining and coordinating the effort.

# TANA Bay Area Team Distributed Face Shields




TANA Bay Area Team and BATA distributed 400 Face Shields to Health Care workers at Tri City Health Center in Fremont CA. Hospital staff were very happy and appreciated TANA community services.

Thank you Jay Talluri, Niranjan Srungavarapu and Anjaiah Chowdary Lavu for your support. Special thanks to Fremont City council member Raj Salwan, Jayaram Komati for attending this event.

TANA Northern California Regional Coordinator Rajanikanth Kakarla. Thanked TANA EC TEAM Satish Vemuri, Bhakta Balla, Venkat Koganti, Malli Vemana, Sumanth Ram and BayArea Ad-Hoc Committee members Bharath Muppirala, Hari Gakkani and Other members.

TANA BayArea team thanked BATA team Vijaya Asuri, Veeru Vuppala, Ramesh Konda, Yashwanth Kudervalli and Prasad Mangina for supporting local events.



# Lunch Meal Distribution to Republic Services (Waste and Trash) Removal Agency




TANA West (Bay area) team in the process of recognizing the efforts of responders who are in the front line to help the nation deal with the crisis and difficult times and offer services to the community.

As part of doing our duty to the community and appreciating their efforts during these tough times and as a token of appreciation the team met with and provided luncheon to Republic services (Waste and Trash) removal agency.



TANA Northern California Regional Coordinator Rajanikanth Kakarla thanked Jayaram Komati, Sateesh Vemuri, Bhakta Balla, Venkat Kognati, Krishna Gompa, Gokul Rachiraju, and Nandu Vithanala for your help and support.

TANA BayArea EC Team Thanked TANA leadership president Jay Talluri, Niranjan Sringavarapu, Anjaiah Chowdary Lavu and Malli Vemana for providing great support.

Special Thanks to Krishna Gompa for your donation and volunteering for this event. Thank you Ashok Kolla for helping the food vendor.

# Food Distribution to Police & Fire Departments




TANA West Team distributed lunch meal to Front Line workers Police Department & Fire Department in Milpitas, CA. They are appreciated TANA local team and thanked TANA services. Also they are very happy recognizing them during difficult times.

TANA Northern California Regional Coordinator thanked Bay Area EC Team Sateesh Vemuri (Tresurer), Bhakta Balla (Foundation Trustee) and Venkat Koganti (Joint Tresurer) for providing support on local events.

TANA Bay Area EC team thanked Jayaram Komati, Bhaskar Vallabhaneni, Srinivas Vallurupalli, Ram Thota, Srikanth Bollineni and other TANA local team members.

Thanks to TANA leadership president Jay Talluri, Niranjan Sringavarapu, Anjaiah Chowdary Lavu for your support. Special thanks to Srinivas Vallurupalli and Bhaskar Vallabhaneni for your donation.



# TANA West Team Distributed Breakfast to Health Care workers at Sutter Community Center, Tracy, CA

TANA West Team distributed breakfast to Health Care workers (200 people) at Sutter Community Center, Tracy, CA. They were really appreciative of our gratitude and thanked TANA services. Also they are very happy recognising them during difficult times.

TANA Northern California Regional Coordinator thanked Bay Area EC Team Sateesh Vemuri (Treasurer), Bhakta Balla (Foundation Trustee) and Venkat Koganti (Joint Treasurer) for providing support on local events.

TANA BayArea EC team thanked Jayaram Komati, Chandra Guntupalli, Suresh Vuyyuru, Naveen Kodali, Sreenivas Veeramalla, Sreenivas Bantupalli and TANA local team.

Thanks TANA leadership president Jay Talluri, Niranjan Sringavarapu, Anjaiah Chowdary Lavu for your support. Special thanks to Gokul Rachiraju and Jogi Naidu Paila for your donation. ❁





# TANA West Team Distributed Breakfast to Health Care workers at Kaiser, Fremont CA




TANA West Team distributed breakfast to Health Care workers (150 people) at Kaiser, Fremont, CA and they appreciated the TANA team. Also they are very happy recognising them during difficult times.

TANA Northern California Regional Coordinator thanked Bay Area EC Team Sateesh Vemuri (Tresurer), Bhakta Balla (Foundation Trustee) and Venkat Koganti (Joint Tresurer) for providing support on local events.

TANA EC Team thanked Jayaram Komati, Veeru Vuppala, Bhaskar Vallabhaneni, Sudhakar Ravuri, Srini and TANA local team members.

Thanks to TANA leadership president Jay Talluri, Niranjan Sringavarapu, Anjaiah Chowdary Lavu for your support. Special thanks to Sateesh Vemuri for sponsoring today's breakfast.



# Face Shields to WellStar Hospital

TANA Atlanta provided Face Shields(PPE) Equipment as a token of appreciation and to honor Doctors and Medical Staff (First responders) at Wellstar Hospital who put their lives in the forefront to save people lives during the difficult times. Wellstar Hospital is one of the biggest in the state of Georgia. Our heartfelt thanks to Anjaiah Chowdary Lavu, Srinivas Lavu, Kiran Gogineni, Nagesh Doddaka, Sree Ram Royyala and rest of the TANA team for help and Support. Special Thanks to Dr. Nandini Sunkireddy for coordinating this event.




# Dinner for Fire Fighters



TANA (Ajay Dandamudi & Team) provided Dinner for Fire Fighters in Tampa, Florida.

# TANA Helps Needy Children

TANA in association with Sripada Anugraha Seva Trust helped needy children ‘Divya Jyothi Anadha Ashram’ during this COVID 19 difficult time by by supplying rice, Kandhipappu and other groceries that are needed for them a month.

This will be on-going effort to help further to feed the hungry.

This event is coordianted and organized by Srinivas Oruganti.

Special thanks to TANA Executive Vice President Anjaiah Chowdary Lavu, Johnny Nimmalapudi, Satish Meka, Sree Chowdary for sponsoring these events.

Thanks to TANA President Jay Talluri, TANA Foundation Chairman Niranjan Srungavarapu and Tana Secretary Ravi Potluri for all the support. ❁








# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS

CURIE LEARNING
*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**

# TANA-NW, Portland: Provided Essentials for Homeless People




TANA NW volunteers provided Pizza meals to homeless people at Salvation Army, Portland on 6th June, 2020. Thanks to our sponsors, Soujanya and Eeswar Konduru for sponsoring the event. Special thanks to Regional coordinator Dev Lavu, Padma Bhogavalli, and Sarika Dukkipati for coordinating the event.

TANA NW volunteers provided pizza dinner for homeless people at Salvation Army, Portland on 20th June, 2020. Thanks to our sponsors, Deepika Dendukuri and Arun Chintalapati for their donations towards the homeless people. Special thanks to Dev Lavu (NW regional coordinator), Padma Bhogavalli and Rajendra Pendurthy for coordinating the event.

TANA NW volunteers coordinated and distributed essential commodities to homeless people from West Women's Shelter, Portland on 20th June. Thanks, Dev Lavu and Venkat Adusumilli for organizing the event.






In collaboration with SEVA Foundation, provided groceries to under privileged people from Portland, OR on 20th, June. Thanks to our volunteers, Mahesh Udata, Venkat Adusumilli, Siva Pendurti, and regional coordinator Dev Lavu for coordinating the entire event. Special thanks to Venkatesan Muthu, PDXA1 realty for providing their truck to transport the essentials to the needy.



TANA NW volunteers provided pizza meal for homeless people at Salvation Army, Portland on 27th June, 2020. Thanks to our anonymous sponsors for their act of kindness in helping the needy during these testing times. Special thanks to our regional coordinator dev lavu and padma Bhogavalli for coordinating the event.

# TANA Online Chess Classes






TANA organized free online Chess coaching classes for 500 kids nation wide for one month through a famous instructor Mr. VR Bobba, Indian Team Chess Coach (1999, 2000, 2004)

This program was coordinated by Lokesh Naidu Konidala (EC-Sports Coordinator) and Venkat Bomma (Adhoc Committee - Sports).






MEDICAL INSURANCE
FOR VISITORS TO USA
New York
OUR SERVICES
USA VISITOR INSURANCE
INTERNATIONAL TRAVEL INSURANCE
SCHENGEN / EUROPE INSURANCE
TRIP CANCELLATION INSURANCE
INTERNATIONAL STUDENT INSURANCE
NEW IMMIGRANT INSURANCE
MURALI TALLURI
FOUNDER
+1 (512) 917-8686
murali@visitorsplaza.com
VISITORS PLAZA
Visitors Medical Insurance Experts
www.visitorsplaza.com | info@visitorsplaza.com
1.800.610.2567



# TANA
## WORLD ENVIRONMENT DAY 2020
## Online Competitions

TANA World Environment Day - Online competitions concluded with the valedictory function on June 8th, 2020.

A total number of 6462 participants across the world have registered for the event, number of judges 250, operational hours in 3 days and competitions conducted in 6 languages.

Sirisha Tunuguntla, TANA Women's Coordinator started the program by invocation prayer. President Jay Talluri welcomed Chief Guest Sri Biswabhusan Harichandan, Honorable Governor of Andhra Pradesh, Chief Guest Sri G. Kishan Reddy, Honorable Minister of state for Home affairs Govt of India, Guest of Honor Sri Raja Karthikeya, UN Diplomat, Guest of Honor Sri T.M. Vijaya Bhaskar (IAS), Chief Secretary of Karnataka, Guest of Honor Sri Ram Villivalam, Illinois State Senator, Guest of Honor Dr. Andrew Fleming, Deputy High Commissioner of Britain Guest of Honor Sri Manmohan Singh IAS, Ex Special Chief Secretary.

Jay Talluri, in his welcome speech highlighted the mission and vision of TANA World environment day online competitions. He has also presented a brief overview of the event.

Governor Biswa Bhusan Harichandan participated as the Chief Guest at the Valedictory function. The Governor said during these lockdowns, people witnessed pollution-free environments, clear air, and pure water. The Governor while participating in a Vvideo conference, said the year 2020 began with major environmental disasters that impacted many lives across the world. The Governor further added biodiversity is the foundation that supports all life.

Union Minister of State for Home Kishan Reddy, advocated massive tree plantation as solution that would

slowdown the impact of climate change, protect people from environment degradation

Niranjan Srungavarapu, TANA Foundation Chairman spoke about the importance of organizing the competitions to raise awa-reness in the community. Anjaiah Chowdary Lavu Executive President, TANA stated protecting the environment is the need of the hour. Secretary Ravi Potluri and TANA leadership congratulated Sirisha Tunguntla and the team for organizing the wonderful event.

All the participants have shown their satisfaction in respect of the competitions, delivery and presentation of all 11 categories covered during the programme. Participants also appreciated the hospitality aspect of the event. The certificates to all the participants were presented by the chief guest and guest of honour. The program ended with a vote of thanks by Jay Talluri by appreciating the efforts of TANA event coordinators and Jignasa Team.

President Jay Talluri concluded the program by vote of thanks to the chief guest who graced the occasion with their presence and appreciated the entire TANA Team and Jignasa Team for their efforts.

Many thanks to Jignasa Y Bhargav, Jaiho Bharateeyam Srinivas Reddy, End Now foundation Anil Rachamalla, India KLU youth team, all TANA regional women forum members, TANA EC, TANA all regional coordinators, NY-NJ team and friends for all your support and restless hours you spent to coordinate this event and making flawless event. It's not possible to mention all names but my sincere gratitude for all the unconditional help you extended.

Special thanks to our Media partners TV5, Mana TV for live telecasting our grand Inaugural and Valedictory ceremonies and Bytegraph team helping with technicals.

Thanks to TNI Live, Ravi Melodies, Viva School, Ambitus World School, End Now Foundation, Telugu Mom's Network, for promoting the event.

Special thanks Jay Talluri, Niranjan Srungavarapu, Harish Koya, Anjaiah Chowdary Lavu, Ravi Potluri, Laxmi Devineni, Sumanth Ram and event coordinators Kiran Parvathala, Vamsi Vasireddy, Padmaja, Madhuri, Uma Katiki,Srilakshmi. Great efforts by Akhila Boppana, Venkatesh and Jignasa team.





# చరిత్ర సృష్టించిన తానా మదర్స్ డే వర్చువల్ గ్లోబల్ కాంపిటీషన్స్ 2020

# అమ్మా నీకు వందనం!

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అధ్వర్యంలో ఈ సంవత్సరం వినూత్నంగా అంతర్జాలంలో నిర్వహించిన 'మదర్స్ డే 2020' వర్చ్యువల్ పోటీలు ఘనంగా జరిగాయి. ఈ లాక్ డౌన్ సమయంలో 'మదర్స్ డే' వేడుకలు నిర్వహించాలన్న పట్టుదలతో తానా అధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి ప్రోత్సాహంతో, ఉమెన్స్ సర్వీసెస్ కో ఆర్డినేటర్ శిరీష తునుగుంట్ల, ఇంటర్నేషనల్ కో-ఆర్డినేటర్ లక్ష్మి దేవినేని నిర్వహణలో తానా సంస్థ అధ్వర్యంలో 'జిజ్ఞాస', 'జయహో భారతీయం' 'AP-NRTS' సంస్థల సహకారంతో నిర్వహించిన ఈ వర్చువల్ గ్లోబల్ కాంపిటీషన్స్-2020, చరిత్రలో ఒక సరికొత్త ప్రయోగం, వినూత్న అనుభవం. రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో 7 విభాగాలలో జరిగిన పోటీలలో వివిధ దేశాల నుండి తెలుగు ప్రజలు దాదాపు 1850 మంది, 45 జూమ్ (ZOOM Video) విభాగాలలో 100 మంది జడ్జీలు పాల్గొని 128 గంటల నిడివిలో కార్యక్రమం జరిపి దిగ్విజయం చేశారు. ఇంత పెద్ద ఎత్తున అంతర్జాలంలో విజయవంతంగా నిర్వహించిన ఈ కార్యక్రమం 'ఇండియన్ బుక్ అఫ్ రికార్డ్స్'లో 'ఇండియన్ వరల్డ్ రికార్డ్' టైటిల్‌ను మరియు 'తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించి చరిత్రలో నిలిచింది. ఈ మదర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు, పెద్దలకు, మహిళలకు, పిల్లలకు మరచిపోలేని తియ్యని జ్ఞాపకాల్ని మిగిల్చింది.




ఈ కార్యక్రమంలో పాల్గొన్న తానా అధ్యక్షులు జయ్ తాళ్లూరి స్వాగతోపన్యాసం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. "అమ్మ అందమైన అనుబంధం.. అంతులేని అనురాగం.. మరపురాని మధుర జ్ఞాపకం," అంటూ అమ్మ గొప్పతనాన్ని కొనియాడారు. ప్రపంచమంతా ఒక సందిగ్ధ పరిస్థితిని ఎదుర్కుంటున్న ఈ సందర్భంలో

ఒకరికొకరు దూరంగా ఉన్నా మానసికంగా అమ్మకు ఎంత దగ్గరగా ఉన్నామో, అమ్మకు మన హృదయాలలో ఎంత గొప్ప స్థానముందో నిరూపించారన్నారు.

మే 16న ప్రారంభోత్సవ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి తమ అమూల్యమైన అనుభవాలను పంచుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో పాల్గొన్న శ్రీ విజయభాస్కర్ (Ex. Director of Department of Language and Culture, Govt. of AP) గారికి, శ్రీ ఎల్.వి. సుబ్రహ్మణ్యం, IAS (Ex.Chief secretary Govt of Andhra Pradesh- present Special Chief Secretary HRD Institute, Govt of Andhra Pradesh) గారికి, శ్రీ అడుసుమిల్లి రాజమౌళి, IAS (Ex Principal Secretary to Chief Minister of Andhra Pradesh-present Principal Secretary (Govt of AP) గారికి, శ్రీ మాధవరావు పట్నాయక్, Judge Consumer Court (Vijayawada) గారికి, శ్రీమతి రజనీప్రియ, Estate Manager - Presidential Secretariat-Rashtrapathi Bhavani-Govt of India గారికి, శ్రీ కోనేరు కాంచన, Secretary KLU గారికి తానా అధ్యక్షులు జయ్ తాళ్లూరి మరియు వారి బృందం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.





INDIAN BOOK of RECORDS

**Indian World Record**

THIS CERTIFICATE IS PRESENTED TO

*Telugu Association of North America*

On this Seventeenth Day of May, 2020

*Special Recognition and Commendations are conveyed to **Telugu Association of North America(TANA)** for organising the largest competition online through video conference for telugu language speaking members across India, USA, UAE, UK and Singapore with the title **"Amma Neeku Vandanam"**. On the occasion of International Women's Day celebrations, **Telugu Association of North America** created and achieved a new **Indian World Record**, and Adjudicated by **Dr. G.V.N.R.S.S.S. Vara Prasad, Advocate,** Supreme Court of India, at Vijayawada, Andhra Pradesh, India.*

Dr. Vivekananda Babu K
Founder Editor
**INDIAN BOOK OF RECORDS**
THE KEEPER OF THE INDIAN RECORDS

www.indianbookofrecords.com www.celebrityworldrecords.com www.indianworldrecords.com

అలాగే మే 17 తేదీ రెండవరోజు జరిగిన ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలు విజేతలను అభినందిస్తూ బహుమతులు ప్రకటించి తమ సందేశాల్లో అమ్మతో తమకున్న మధురానుభూతులను నెమరు వేసుకున్నారు.

పద్మభూషణ్ శ్రీ వరప్రసాద్ రెడ్డి (Chairperson, Santha Biotech) గారికి, శ్రీ విజయభాస్కర్ (Ex. Director of Department of Language and Culture, Govt. of AP) గారికి, శ్రీ మన్మోహన్ సింగ్, IAS (Ex Special Chief Secretary, Govt of AP) గారికి, శ్రీ పి.వి. సునీల్‌కుమార్, IPS DG , Chief , CID, Govt. of AP గారికి,

శ్రీ అడుసుమిల్లి రాజమౌళి, IAS Principal Secretary, Govt of AP గారికి, శ్రీ వి.వి. (జెడి) లక్ష్మీనారాయణ, IPS (Ex Joint Direct CBI) గారికి, శ్రీ మేడసాని వెంకట్, Chairman, AP NRTS, Govt. of AP గారికి, డా॥ రమేష్‌బాబు పోతినేని, Cardiologist (Chairman, Ramesh Hospitals) గారికి, శ్రీ హిమాన్షు శుక్లా, IAS Joint Collector, West Godavari, Ex Director, AP Tourism గారికి తానా అధ్యక్షులు జయ్ తాళ్లూరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి పాలు పంచుకున్న తానా పూర్వ అధ్యక్షులు శ్రీ జయరామ్ కోమటి, శ్రీ. గంగాధర్ నాదెళ్ల, డా॥ చౌదరి జంపాల, శ్రీ సతీష్ వేమన ప్రసంగించి తల్లులందరికీ శుభాకాంక్షలు తెలిపి అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు బృందాన్ని అభినందించారు.

ఆహుతులుగా విచ్చేసి శుభాకాంక్షలు అందించిన ప్రముఖ వైద్యులు, కోవిడ్ బాధితులకు ఫ్రంట్ లైన్‌లో ఉండి వైద్యసేవలు సేవలందిస్తున్న డాక్టర్ రాజా తల్లూరి, డాక్టర్ గాయత్రి తల్లూరి, డాక్టర్ భారతి రెడ్డి తదితరులకు తానా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అలాగే ప్రస్తుత తానా కార్యవర్గం తానా బోర్డు చైర్మన్ హరీష్ కోయ, తానా ఫౌండేషన్ చైర్మన్ నిరంజన్ శృంగవరపు, ఎగ్జిక్యూటివ్







వైస్ ప్రెసిడెంట్, అంజయ్య చౌదరి లావు, కార్యదర్శి రవి పొట్లూరి, అంతర్జాతీయ సమన్వయకర్త లక్ష్మి దేవినేని, కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ మల్లి వేమన, తానా ఫౌండేషన్ ట్రస్టీలు విశ్వనాథ్ నాయునిపతి, సమన్వయకర్తలు సుమంత్ రామిశెట్టి, శ్రీధర్ తల్లూరి, మురళి తల్లూరి, సునీల్ పంత్ర, రాజా కసుకుర్తి తదితరులు తానా చేసిన వివిధ సేవల గురించి వివరించి, ప్రతి ఒక్కరినీ అభినందించారు.

ప్రారంభోత్సవ మరియు వాల్డిక్టరీ కార్యక్రమాలకు, శిరీషా తునుగుంట్ల, భార్గవ్ జిజ్ఞాస వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ప్రోగ్రామ్ లీడ్స్ వివిధ విభాగాలలో విజేతలను ప్రకటించి, పాల్గొన్న వారికి, వారి విలువైన సమయాన్ని కేటాయించిన న్యాయమూర్తులకు అభినందనలు తెలిపారు.

శిరీష తునుగుంట్ల మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అహర్నిశలు శ్రమించిన తానా రీజన్లలోని ఉమెన్ ఫోరం

సభ్యులు పద్మజ బేవర, హిమాబిందు కోడూరు, శ్రీలక్ష్మి మామిడిపల్లి, రేఖ ఉప్పుటూరి, మాధురి ఏలూరి, శ్రావణి, డాక్టర్ ఉమా కటికి, 'జిజ్ఞాస' సంస్థ డైరెక్టర్ భార్గవగారు, వారి బృందానికి, 'జయహో భారతీయం' ఫౌండర్ శ్రీనివాస్‌గారికి, ఆంధ్రప్రదేశ్ AP-NRTS సంస్థకు, ఎల్లప్పుడూ వెన్నంటి ఉండే న్యూయార్క్ టీం దీపిక సమ్మెట, శైలజ చల్లపల్లి, కృష్ణశ్రీ గంధం, హరిశంకర్ రాసపుత్ర, స్నేహ, ఇండియా యూత్ కోఆర్డినేటర్లు వెంకటేష్, నిఖిలా ఇంకా చాలామందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు.

అలాగే ఈ కార్యక్రమానికి సాంకేతిక సహాయంతో పాటు, అన్నిరకాలుగా బాధ్యతలు తీసుకుని అండగా నిలచిన సుమంత్ రామిశెట్టి, న్యూయార్క్ RC గారికి, పృధ్వీ చేకూరి, వంశీ వాసిరెడ్డి, సురేష్ మిట్టపల్లిగార్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ప్రారంభ కార్యక్రమాన్ని ప్రసారం చేసిన US1 TV, Sakshi TV వారికి, ముగింపు కార్యక్రమాన్ని ప్రసారం చేసిన TV Asia



బృందానికి, ప్రచారం చేసిన Telugu NRI Radio, Mana TV, Radio Vani బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా 'అమ్మ నీకు వందనం'లో ఒక పాట చేసి, తల్లులందరికీ అంకితం చేసినందుకు సింగర్ రవి మండకు కృతజ్ఞతలు తెలిపారు. ❀



Razberry's
Making Moments Memorable
YOUR DAY ... YOUR VISION
Weddings • Sweet 16
Social Events • Corporate Events
\Razberrys.Banquet.center
834 State Rt 12
Flemington, NJ, 08825
908-782-2379 • 908-399-9459
www.razberrys.net

# 'తానా ప్రపంచ సాహిత్యవేదిక' ఆవిర్భావం
# భాషాచరిత్రలో చారిత్రాత్మక ఘట్టం





ఉత్తర అమెరికా తెలుగు సంఘం( తానా) సాహిత్య విభాగంగా 'తానా ప్రపంచ సాహిత్యవేదిక'ను ఏర్పాటు చేయటం తెలుగు భాషా చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించవచ్చు.

ప్రపంచంలోని దాదాపు 18 కోట్ల మంది తెలుగు వారి మనసు భాష, మాతృభాష, మన తెలుగు భాష. ఇటువంటి తెలుగు భాషను పరిరక్షించుకోవటానికి, తెలుగు సాహితీ ప్రక్రియలను కాపాడుకోవటానికి అత్యంత విలువైన తెలుగు సంస్కృతికి పరిపుష్టిని కలిగించటానికి ప్రపంచంలోని తెలుగు భాషీయులను, తెలుగు భాషాభిమానులను, తెలుగు పండితులను, కళాకారులు- అందరినీ ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి ఒక సుసంపన్నమైన సంఘటిత భాషా స్ఫూర్తిని, సాంస్కృతిక వారసత్వ శక్తిని ప్రకటించడానికి, ఆ సంపదను భావితరాలకు అందించడానికి ఈ వేదికను ఏర్పాటుచేయడం జరిగింది.

మేధోమదనంతో, దీర్ఘకాలికమైన ప్రయోజనంతో, విశిష్టమైన ప్రణాళికలతో, అకుంఠితమైన మాతృభాషాభిమానంతో, ముందుచూపుతో తానా వారు సంపూర్ణమైన ప్రయత్నం చేశారని చెప్పాలి. భాషా పరిరక్షణ కోసం మొదలైన మహాయజ్ఞంగా దీనిని అభివర్ణించవచ్చు.

'తానా ప్రపంచ సాహిత్య వేదిక'ను ప్రారంభిస్తూ తానా అధ్యక్షులు శ్రీ జయశేఖర్ తాళ్లూరి మాట్లాడుతూ, "అందమైన భాష, తీయనైన భాష, మన తెలుగు భాష. పరిపాలనకైనా,పలుకుబడికైనా, పాటకైనా, మంచిమాటకైనా అనువైనది ఈ భాష. అందుకే ఈ భాషను 'ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్' అని అన్నారు పెద్దలు.

"దేశభాషలందు తెలుగు లెస్స' అన్నారు శ్రీకృష్ణదేవరాయలు. ఇటువంటి గొప్ప భాష మన మాతృభాష అయినందుకు మనం గర్వపడాలి. అటువంటి గొప్పదైన తెలుగుభాష ప్రస్తుతం నిరాదరణకు గురవుతోంది. భాషలోని మాధుర్యాన్ని భావితరాలకు తెలియజేసి మన భాషను పరిరక్షించాల్సిన అవసరం ఈరోజు ఎంతైనా ఉంది. ఏ బిడ్డకైనా మాతృభాషలో

పునాదులు పడితే ఇతర భాషలు సులభంగా వస్తాయి. మేధ కూడా పెరుగుతుంది. భావ స్పష్టత ఉంటుంది. అంతేకానీ పరభాషలో పునాదులు వేయడం సరికాదని మా భావన.

“ఈ తరానికి మన భాషా మాధుర్యాన్ని అందించే ప్రయత్నంలో తానా ముందుండి పని చేస్తుంది. భాషా వైభవం ఈ తరానికి తెలిసేలా అనేక కార్యక్రమాలు చేయబోతున్నాము. భాషాభివృద్ధికి తానా సాహిత్య వేదిక ద్వారా చిత్తశుద్ధితో కృషి చేస్తాం,” అని ఆయన అన్నారు.

తెలుగు సాహిత్యం అత్యంత విలువైనది. మన జ్ఞానం, మన విజ్ఞానం అంతా భాష ద్వారా, సాహిత్యం ద్వారా భావితరాలకు చేరుతుంది. ఎప్పుడైతే మాతృ భాషాసాహిత్యాలు పిల్లలకు దూరమయ్యాయో పెద్దలు తరతరాలుగా నిక్షిప్తం చేసిన జ్ఞానం కూడా కనుమరుగవుతుంది. కాబట్టి సాహిత్యాన్ని పరిరక్షించు కోవాల్సిన అవసరం ఉంది. మన సాహిత్యంలో అనేక ప్రక్రియలున్నాయి. పద్యం, అవధానం, వచన కవిత్వం, గేయం, మినీకవిత్వం, కథానిక, కథ, నవల- ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో ఎన్నో ప్రక్రియలు ఉన్నాయి. ఈ ప్రక్రియలను ప్రోత్సహించడానికి తానా వేదిక పూనుకుంటుంది.

తెలుగు సంస్కృతి ఎంతో గొప్పది. అది ప్రకృతితో మమేకమైన సంస్కృతి. విలువైనది కూడా. మన పండుగలు సంప్రదాయాలు ఎంతో ఉత్తమ మైనవి, ఉదాత్తమైనవి. వీటన్నింటినీ పరిరక్షించు కోవాల్సిన అవసరం నేడు ఉంది. వీటిని భావితరా లకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. తానా దానికి ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది. తెలుగు భాషా సాహిత్య సంస్కృతుల పరిరక్షణ కోసం అనేక కార్య క్రమాలు చేపట్టబోతుంది తానా వేదిక. సాహిత్యవేదిక ద్వారా నెల నెలా క్రమం తప్పకుండా సాహిత్య కార్య క్రమాలు నిర్వహించబోతున్నారు. అంతేకాకుండా సందర్భానుసారం కవిసమ్మేళనాలు, అవధానాలు, కవితల పోటీలుతో పాటు బాలబాలికలు, మహిళలను, వర్ధమాన కవులను ప్రోత్సహించే విధంగా వినూత్నమైన. నిర్మాణాత్మకమైన ప్రణాళికలతో ముందుకు వస్తుంది వేదిక.

సాహిత్యరంగంలో నిష్ణాతులైన తానా పెద్దల మార్గ నిర్దేశకత్వంలో, తానా కార్యవర్గ సభ్యుల సహ కారంతో చక్కటి కార్యక్రమాలు నిర్వహించబడ తాయి. తెలుగుభాషకు నూతన శోభను తేవడానికి, కవులలో సరికొత్త ఉత్సాహాన్ని కలిగించటానికి పూనికతో ముందుకు కదులుతోంది వేదిక.

తానా పూర్వాధ్యక్షులు, భాషాప్రియులు, నిరం తర సాహితీ సేవాతత్పరులు శ్రీ ప్రసాద్ తోటకూర నిర్వహణలో ఈ వేదిక ద్విగుణీకృతోత్సాహంతో మహో జ్వలమైన భాషోద్యమం నిర్వహించబోతుంది.

శత శతకకవి శ్రీ శ్రీనివాస్ చిగురుమళ్ల సమ న్వయకర్తగా విశిష్టమైన సేవలు అందించబోతు న్నారు.

ప్రారంభ కార్యక్రమంగా ప్రఖ్యాత జానపద వాగ్గేయకారుడు వంగపండు ప్రసాద్‌గారితో జరిగిన కార్యక్రమం శ్రోతలను ఉర్రూతలూగించింది.

రెండవ కార్యక్రమంగా జరిగిన ‘ప్రపంచ స్థాయి నాన్న కవితల పోటీలు’ కవులలో నూతనో త్సాహాన్ని నింపాయి. దీనిలో భాగంగానే జూన్ 21, 2020 తేదీన ‘పితృ దినోత్సవం’ సందర్భంగా ‘నాన్నా నీకు నమస్కారం’ కార్యక్రమంలో శ్రీ సిరివెన్నెల సీతా రామశాస్త్రి, శ్రీ తనికెళ్ల భరణి విశిష్ట అతిథులుగా హాజరై సాహిత్యవేదిక చేస్తున్న కృషిని అభినందిం చారు. మూడవ కార్యక్రమంగా జరిగిన ‘జె.కె. భారవి గారితో ముఖాముఖి’ కార్యక్రమం ఆద్యంతం అలరించింది.

తానా ప్రపంచ సాహిత్యవేదిక భవిష్యత్తులో అనేకమంది కవులను ప్రపంచానికి పరిచయం చేస్తుంది అనడంలో సంశయం లేదు. భాషా వైభవాన్ని ప్రపంచానికి చాటుతుంది అనడంలో సందేహం లేదు.



# ఘనంగా పితృ దినోత్సవ వేడుకలు

## అంతర్జాతీయ కవితల పోటీ విజేతలకు బహుమతి ప్రదానం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అంతర్జాతీయ పితృ దినోత్సవ వేడుకలను అంతర్జాలంలో ఘనంగా నిర్వహించింది. 'ఘనుడు నాన్న త్యాగధనుడు నాన్న' అనే అంశంపై తానా నిర్వహించిన ప్రపంచ స్థాయి కవితల పోటీల్లో విజేతలైన వారికి బహుమతి ప్రదానం జరిగింది.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి మాట్లాడుతూ, "నాన్న త్యాగాలు మరువలేనివని నాన్న కంటే గొప్ప దైవం లేదని నాన్న కేవలం పిల్లల్ని పెంచి ఇంటికే పరిమితమైన పాత్ర కాదని ఆయనది సామాజిక బాధ్యత అని, ఒక గొప్ప బిడ్డను తయారుచేయడం, తద్వారా గొప్ప సమాజాన్ని నిర్మించగలగటం ఘనమైన నాన్న వ్యక్తిత్వంతోనే ముడిపడి ఉంటుందని, కాబట్టి నాన్న ఉన్నతంగా, ఉత్తమంగా, నీతివంతంగా, ఆదర్శవంతంగా ఉండాలని తద్వారా ఉదాత్తమైన సమాజం ఏర్పడుతుంది," దని అన్నారు. ప్రపంచ స్థాయిలో నాన్న కవితల పోటీలు నిర్వహించినందుకు తానాను ఆయన అభినందించారు. విజేతలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

మరో విశిష్ట అతిథిగా విచ్చేసిన శ్రీ తనికెళ్ల భరణి మాట్లాడుతూ, "నాన్న అనే అంశం పై తానావారు కవితల పోటీలు నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమైన విషయమని తెలుగు భాషకు, సాహిత్యానికి





తానా చేస్తున్న సేవలను అభినందనీయు,''మని అన్నారు.

తానా అధ్యక్షులు శ్రీ తాళ్లూరి జయశేఖర్ మాట్లాడుతూ, ''నాన్న నారికేళం వంటివాడని పైకి కఠినంగా కనపడినా లోపల అనురాగం, అభిమానం అనే తీయని కొబ్బరి, కొబ్బరి నీళ్లు ఉంటాయని, అటువంటి నాన్న అనుభవాలను, అనుభూతులను అక్షరరూపంగా మలచడానికి, మనసులో నాన్న జ్ఞాపకాలు నిక్షిప్తం చేయటానికి ప్రపంచస్థాయి కవితల పోటీలు నిర్వహించామని, ఈ పోటీలో ఆస్ట్రేలియా, అమెరికా, సౌత్ ఆఫ్రికా, ఒమన్, బెహరైన్ వంటి దేశాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, ఒడిసా, మహారాష్ట్రలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 750 మంది పాల్గొని అద్భుతమైన కవితలు రాశారు. అసాధారణమైన స్పందన లభించింది. మా దృష్టిలో నాన్న మీద రాయబడిన ప్రతీ కవితా ఉత్తమ కవితే కాబట్టి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ కవీ ఉత్తమకవే అని, బహుమతి పొందినట్లే అని మేము భావిస్తూ పాల్గొన్న ప్రతీ కవికీ ప్రశంసాపత్రాలను అంద జేస్తున్నా,''మని అన్నారు.

ఈ కార్యక్రమానికి పోషకదాత 'వెన్నం ఫౌండేషన్' ఛైర్మన్ మురళీ వెన్నంగారికి, సాంకేతిక సహకారం అందించిన 'బైట్ గ్రాఫ్ స్టుడియో' అధినేత ప్రశాంత్‌గారికి, ప్రసారం చేసిన 'మన టీవీ' వారికి, 'టీవీ 5 (ఇంటర్నేషనల్)' వారికి ధన్యవాదాలు తెలియజేశారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేశారు.

ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా డా॥ కళాగీత (అమెరికా), కిరణ్‌ప్రభ (అమెరికా) వ్యవహరించారని ఆయన తెలియజేశారు.

ప్రథమ బహుమతి (రూ. 10,116) మౌనశ్రీ మల్లిక్, ద్వితీయ బహుమతి (రూ. 7,116 ) జయశ్రీ మువ్వా, తృతీయ బహుమతి (రూ. 5,116/) ప్రొ॥ రామా చంద్రమౌళి గెలుచుకొన్నారని తానా పూర్వ అధ్యక్షులు చౌదరి జంపాలగారు అధికారికంగా ప్రకటించారు.

మరిన్ని వివరాలను వేదిక నిర్వాహకులు శ్రీ ప్రసాద్ తోటకూర తెలియజేస్తూ, ముందుగా చైనా సరిహద్దుల్లో వీరమరణం పొందిన భారత సైనికులకు







నివాళులర్పిస్తూ... 'నాన్నా నీకు నమస్కారం' కార్య క్రమాన్ని వారి త్యాగనిరతికి అంకితం చేస్తున్నామని అన్నారు.

పోటీల ఫలితాల గురించి మరిన్ని వివరాలు తెలియజేస్తూ, 23 మందికి 'నాన్న నీకు నమస్కారం' లైవ్ కవిసమ్మేళనంలో పాల్గొని కవితలు చదివే అవకాశం మరియు సర్టిఫికెట్లు లభించాయి. వారు-

శ్రీ రాపోలు సీతారామరాజు (సౌతాఫ్రికా), శ్రీ అల్లాల రత్నాకర్ (బెహరైన్), శ్రీమతి కొప్పుల దివ్య ప్రశాంత్ (ఆస్ట్రేలియా), శ్రీ పంతుల కృష్ణ సుమంత్ (ఒమన్), డా॥ నక్త వెంకటమనోహరరాజు (అమెరికా), డా॥ వడ్డేపల్లి కృష్ణ ( హైదరాబాద్), శ్రీమతి సి. యమున (హైదరాబాద్), శ్రీ సిరాశ్రీ (హైదరా బాద్), శ్రీమతి మధురాంతకం మంజుల (తమిళ నాడు), శ్రీమతి పుష్పలత ( బెంగళూరు), శ్రీ సిద్ధాం తపు ప్రభాకరాచార్యులు (అశ్వారావుపేట), డా॥ అడిగొప్పుల శేషు ( భద్రాద్రి), శ్రీ చలపాక ప్రకాష్ (విజయవాడ), శ్రీమతి రమాదేవి కులకర్ణి ( హైదరా బాద్), డా॥ మనోహరరావు ఉమాగాంధీ (విశాఖ పట్నం), శ్రీమతి చంద్రకళ యలవర్తి (అమెరికా), శ్రీ పుప్పాల కృష్ణచంద్రమౌళి (ఒరిస్సా), డా॥ ఎమ్. సి.దాస్. (విజయవాడ), శ్రీ బండారి రాజ్‌కుమార్ (వరంగల్), శ్రీ గూటం స్వామి (రాజమండ్రి), శ్రీమతి గట్టు రాధికామోహన్ (హనుమకొండ), శ్రీ బొడ్డ కుర్మా రావు (విశాఖపట్నం).

మరో 41 మందికి విశిష్ట బహుమతులు (గిఫ్ట్ ప్యాక్‌లు+సర్టిఫికెట్లు) లభించాయి. మరో 70మందికి ప్రోత్సాహక ప్రశంశాపత్రాలు అందించడం జరిగింది. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని ఆయన తెలియ జేశారు.

విశిష్ట బహుమతులు వచ్చినవారిని కొంత మందిని ప్రత్యేక ప్రోత్సాహకాలు అనగా లైవ్ కార్య క్రమంలో కవిత చదివే అవకాశం కల్పించడం వలన ఒక్కొక్కరికి రెండు బహుమతులు వచ్చినట్లు భ్రమ కలుగుతుందని అది నిజం కాదని. ఒక కవికి ఒక బహుమతి అందజేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. తానా ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీ నిరంజన్ శృంగవరపు వందన సమర్పణ చేస్తూ, "ఈ కార్యక్రమం ఇంతటి ఘనంగా జరగటానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ తానా తరుపున ధన్యవాదాలు," అని అన్నారు.

సమన్వయకర్త శ్రీ చిగురుమళ్ల శ్రీనివాస్, తానా న్యూజెర్సీ కో ఆర్డినేటర్ శ్రీ రాజా కసుకుర్తి, మరెందరో పెద్దలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఫేస్‌బుక్‌లో, యుట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా లక్షలాదిమంది వీక్షించారు. ఈ కార్యక్రమం తెలుగు కవులలో నూతనోత్సాహాన్ని నింపింది. కొన్ని వందలమంది కవులకు ఏకకాలంలో ప్రపంచ వేదికకు పరిచయం అయిన సంతృప్తి లభించింది. ✿


Enjoy Araku
Boomi Instant Coffee
Arabica Beans from Araku Valley
Award Winning Beans
Quality Highly Ranked by
Specialty Coffee Association
No Chicory. 100% Pure Coffee
Tastes like Filter Coffee
Available at your local Indian stores.
araku
boomi
instant
coffee
boomi
100 %
natural
araku
boomi
instant
coffee
Net Weight 3.50 oz (100 g)
wecare@boomicoffee.com
boomicoffee.com

తానా ప్రపంచస్థాయి కవితల పోటీలో
ప్రథమ బహుమతి పొందిన కవిత



# జీవలక్షణం


## మౌనశ్రీ మల్లిక్
వర్ధన్నపేట, వరంగల్ జిల్లా, తెలంగాణ




తలకొరివి పెట్టి వెనుదిరగ్గానే
నా భుజమ్మీద చెయ్యేసి
కన్నీరు తుడిచి నిద్రపుచ్చింది నీడ

బాల్యంలో నవ్వుతూ కనిపించిన నాన్న
ఆపై మౌనిగా మారాడు
రోజంతా ఏ శ్రమయాగం చేసేవాడో
మా ఆకలి మంటలపై వర్షఋతువై మెరిసేవాడు
మా కోసం ఏ ఉషస్సును కలగనేవాడో
రక్షణ కంచెగా మారాడు

ఏ అర్ధరాత్రో వచ్చి మా చిట్టి బొజ్జలపై
మునివేళ్లతో అనురాగ కవిత్వం రాసేవాడు
నేను నాన్నను ప్రశాంతంగా చూడలేదు
ఆయన సేదతీరే కుర్చీ కూడా  కదిలేది
చలనశీలత్వం తన జీవలక్షణం

ఒట్టి చేతులతో వెళ్లిన నాన్న
దోసెడు దినుసులతో వచ్చేవాడు
ఇక అమ్మ రేపటి వంటను కలగనేది

నాన్నలు స్వాభిమానులు
బిడ్డలకు రెక్కలు రాగానే
మారాజులా మహాప్రస్థానం
చేరుతారు
మన నీడలా మారిపోతారు

తానా ప్రపంచస్థాయి కవితల పోటీలో
ద్వితీయ బహుమతి పొందిన కవిత



# నాన్నా...

జయశ్రీ మువ్వా
ఖమ్మం, తెలంగాణ

ఊరి కొట్టవే నాన్నా... ఒంటరిగా
మాట్లాడుతూనే వున్నా...
ఎదురొచ్చేదాకా ఆగకుండా వెళ్లావు
ఎదురు చూపయ్యావే...

ఉప్పాటలో మూట దించావు
ముప్పేట నీరవుతుంది నాన్నా...
పొలిమేర మలుపులో ఎంతసేపు కూర్చుంటావు
పొలమారి పోతున్నా నాన్నా
ఓసారి తల నిమిరిపోవూ...

తలపుల గడి అందట్లేదు నాన్న
వచ్చి ఎత్తుకోవూ...
డప్పుకొట్టి ముసలాయ్ పిలిచాడని
వెళ్తున్నావే... నాన్నా... చెప్పులేసుకోవూ...

గళ్లచొక్కా గంజెక్కువైందేమో
మళ్లీ తడిపారేస్తా... ఆగు నాన్నా...

నలుగురూ నిను మోస్తుంటే.
చూపు నలుసైంది నాన్నా...
ఉఫ్ అనవూ...

ముందుబావి బొక్కెన మునిగిపోయింది
పాతాళగిలకై తీసిపోవూ...

ఎంతసేపని దాకుంటావు..
నువ్వే గెలిచావులే ఇక రా నాన్నా

అమ్మా బొట్టేదీ అంటే నీ
నుదుట దిద్దుతోంది...
ఏయ్ అను నాన్నా...

భయమేస్తోంది నాన్నా...
గట్టిగా చేయి పట్టుకోవూ

కొమరయ్య చిల్లుపెట్టి ఇచ్చాడు కుండ...
తమ్ముడిదేం తప్పలేదు నాన్నా...

ఊరి పెళ్లికి పిలుపొచ్చింది నాన్న
ఇంటిగడప బొట్టెట్టి పిలిచినా కదలదే

నువ్వు దాటెళ్లిపోయావుగా నాన్న
నాన్నా...
ఒకసారి రావా...!!

తానా ప్రపంచస్థాయి కవితల పోటీలో
తృతీయ బహుమతి పొందిన కవిత



# నాన్న సూర్యుడు


## రామా చంద్రమౌళి

వరంగల్, తెలంగాణ




నిర్లిప్తంగా ఆకాశంలోకి చూచీ చూచీ
తీక్షణమైన కాంతిని విరజిమ్మే, నాన్న కళ్లలోకి చూచినపుడు
నాన్నంటే 'సూర్యుడని' అర్థమైంది
ఏకచక్ర రథం, సప్తసర్పాల పగ్గాలు, దారి తెలియని మేఘాల్లో ప్రయాణం
తొడలు లేని అనూరుడు సారథి
జీవితమంటే పోరాటం  అని చెప్పే నాన్న,
ఎవరికివారు పడిపోకుండా, తమాయించుకుంటూ, నియమిత వేగంతో
సరిగ్గా ఉదయిస్తూ, అస్తమిస్తూ.. ప్రతినిత్యం జన్మిస్తూ, మరణిస్తూ
పడిలేస్తూ, లేచి మళ్లీ పడుతూ చేసే ప్రయాణమే జీవితమని చెబుతున్నపుడు
పాఠమై ప్రతిధ్వనించే నాన్న ఒక సముద్రం  అని కూడా అర్థమైంది-
అమ్మ భూదేవి
నాగలి పోటులో ఆమె గుండెల్ని ఎవరు ఎన్నిసార్లు గాయపర్చినా
అక్కున చేర్చుకుని నోటికి అన్నాన్నే అందించే అమ్మను
అమృత ప్రవాహాలతో రసస్నపితం చేసే నాన్న,
నాన్న ఒక నది అని కూడా అర్థమైంది-
గర్జిస్తూ ముందుకు ఉరకడమే జీవితమని బోధిస్తూ
నది నుండే సముద్రం పుడ్తూ, మళ్లీ సముద్రం నుండే నది ఉద్భవిస్తూ
బ్రతుకు ఒక బండి చక్రమనీ... తిరుగుతూ ఆగుతూ, ఆగుతూ మళ్లీ తిరుగుతూ
పూర్ణ మదః పూర్ణమిదం.. పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావిశిష్యతే
పూర్ణానికి పూర్ణాన్ని కలిపినా... పూర్ణం నుండి పూర్ణాన్ని తీసివేసినా పూర్ణమే మిగుల్తుందని
ఏది పూర్ణమో ఏది శూన్యమో విడమర్చి చెప్పే నాన్న... ఆది గురువు
చిన్ననాడు గుర్రమై వీపుపై నన్ను మోస్తున్నపుడు
నాన్నంటే సృష్టి అనీ, మూల బిందువనీ, ప్రాణప్రదాత అనీ అర్థమైంది-

నులక మంచంలో... నాన్నను కౌగలించుకుని నిద్రిస్తున్నపుడు
నేను పచ్చి మట్టిపొరల్లో మొలకెత్తవలసిన ఒక విత్తనాన్ని

## 11వ అమెరికా తెలుగు సాహితీ సదస్సు - సభా విశేష సంచిక విడుదల

నవంబర్ 2-3, 2019 తేదీలలో ఓర్లాండో మహా నగరంలో జరిగిన 11వ అమెరికా తెలుగు సాహితీ సదస్సులో పాల్గొని దిగ్విజయం చేసిన తెలుగు భాషా సాహిత్యాభిమానులందరికీ వంగూరి ఫౌండేషన్ ఛైర్మన్ వంగూరి చిట్టెన్‌రాజు ధన్యవాదాలు తెలిపారు.

వంగూరి చిట్టెన్‌రాజు, మధు చెరుకూరి సంపాదకత్వంలో ఈ సంచిక రూపొందింది.

సంస్థ సత్సంప్రదాయాన్ని అనుసరిస్తూ ఆ రెండు రోజుల సాహితీ సదస్సులో జరిగిన కార్యక్రమాల విశేషాలు పొందుపరిచిన సభా విశేష సంచిక ప్రచురించారు.

భారతదేశం నుంచీ, అమెరికాలో అనేక నగరాల నుంచీ వచ్చిన అనేకమంది వక్తల ప్రసంగ వ్యాసాలూ, ఆయా వక్తల పరిచయాలూ, గత సదస్సుల సింహావలోకనం, జీవనసాఫల్య పురస్కార విశేషాలు, వదాన్యులకి వందనాలు, సుమారు 100 ఫొటోలతో సదస్సు చిత్రమాలిక, 15 పైగా నూతన గ్రంధావిష్కరణలతో ఈ సభా విశేష సంచిక వెలువడింది. ముఖ్యంగా ఆయా ప్రసంగాలనీ, ముఖ్య సంఘటనలనీ పదే, పదే వీక్షించి ఆనందించడానికి కావలసిన దృశ్యమాలిక వీడియో లంకెలు సంచిక చివర్న ఇవ్వబడ్డాయి.




ఈ సభావిశేష సంచిక రూప కల్పనకి సహకరించిన వక్తలకీ, నిర్వాహక బృందానికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

కినిగె డాట్‌కామ్‌లో ఈ సంచికను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.



కథ



# సందడి

పాపినేని శివశంకర్






కవిత, కథ, సాహిత్య విమర్శ- ఈ మూడు ప్రక్రియల్లోను రచనలు చేసే పాపినేని శివశంకర్ కవితా ఓ కవితా!, రైతు కవిత, విస్మృత కథ, వార్షిక కవితా సంకలనాలకు సహ సంపాదకులు. ఐదు కవితాసంపుటాలు, రెండు కథాసంపుటాలు, మూడు విమర్శనాగ్రంథాలు, తల్లీ నిన్ను దలంచి పద్య వ్యాఖ్యాన గ్రంథం రచించారు. 'రజనీగంధ' కవితా సంపుటికి *2016*లో కేంద్ర సాహిత్య అకాడెమి అవార్డు లభించింది. నివాసం గుంటూరు.

## మొదటి కృష్ణుడు

నడిరాత్రి. కటిక చీకటి. గాఢ నిశ్శబ్దం. అక్కడక్కడ కప్పల బెకబెక, ఎక్కడో కుక్కపిల్ల 'కుయ్ కుయ్' తప్ప ఏ అలికిడీలేదు. ఊరు ఊరంతా మొద్దు నిద్రలో తూలిపోతూ ఉంది. అంతలోనే ఉన్నట్టుండి పసిపిల్లలు దడుచుకొనేట్టు, పెద్దవాళ్లు ఉలిక్కిపడేట్టు ఎక్కడినుంచో భయంకర తుఫానులాంటి శబ్దం.

"ఏయ్ కాపాలీ!"

"ఓ ఓ ఓ ఓ ఓ..."

"మాత సెలవిచ్చిన ప్రకారం గండ భేరుండ పక్షుల్ని చంపి, ఆ నెత్తుర్లో వెయ్యిసార్లు స్నానం చేశాను. నాకు ఇక చావులేదు కదూ!"

"లేదు."

"లేదు కదూ!"

"లే...దు."

ఈ అరుపులకి ఊరంతా నిద్ర లేచింది. ఎవరికీ ఏమీ అర్థంకాలా. ఊరకుక్కలు అరుపులకి లంకించుకున్నాయి. జనమంతా పోలోమని తలా ఒక కర్రో, బడితో చేతబట్టి వెదకటం మొదలుపెట్టారు. చివరికి ఆ కేకలు ఊరమ్మట చెరువొడ్డున పెద్ద ఊడలమర్రి చెట్టు నుంచి వస్తున్నాయని అర్థమైంది. కాస్త గట్టి గుండె గలవాళ్లు ఏదైతే అది అయ్యిందని మర్రిచెట్టు చుట్టూ చేరారు. బేటరీ లైట్ వెలుతుర్లో రెండు ఆకారాలు కనబడ్డాయి. ఒక ఆకారం ఒక చేత్తో ఊడ పట్టుకొని వీరంగం వేస్తుంది. రెండో ఆకారం చెట్టు మొదట్లో తొర్రలో కూర్చొని ఉంది. మొదటిదాని పేరు రంగడు అనబడే పొన్నెగంటి పాండురంగమూర్తి. రెండోదాని పేరు సత్రకాయ అనబడే కనగాల పాపారావు. ఇద్దరూ ఆ ఊరి మనుషులే కావటాన, బొత్తిగా దెయ్యం బాపతు కాకపోవటాన బడితెపూజ తప్పింది.

"అద్దరేత్రి మద్దెల దరువని యీడేం జేత్తన్నారా?" గద్దించాడు ఒక పెద్దాయన.

"నీకు జెప్పాలా యేంది?" అన్నాడు పాండురంగ పెడసరంగా, గుట్టు రట్టు కాగూడదని.

"ఊడల్లో ఉయ్యాలూగుతున్నాంలే," అన్నాడు పాపారావు కొంటెగా.

"అట్టనా? ఆ వంతున ఇద్దర్నీ కట్టగట్టి సెర్లో ఊపండ్రా ఉయ్యాల," అని కుర్రాళ్లు కర్రలెత్తి మీద మీదకి పోయారు. పెద్దవాళ్లు వారించి ఏం చేస్తున్నారని గట్టిగా రెట్టించగా పాండురంగమూర్తి నోరు విప్పాడు.

వాడికి నాటకాల పిచ్చి. వారం కిందటే 'బాల నాగమ్మ' నాటకం చూసి వచ్చాడు పక్క ఊళ్లో. మాయల ఫకీరు వేషం బాగా నచ్చింది వాడికి. వాడికి తోడుబోయిన వాడే పాపారావు. మన ఊళ్లో మనమే ఈ నాటకం ఆడదాం అనుకున్నారు. ఎక్కడిదో అట్ట చిరిగిన 'బాలనాగమ్మ' (విద్వాన్ కణ్వశ్రీ) నాటకం సంపాదించాడు పాండురంగ. ఇంకా నలుగురైదుగురు కుర్రాళ్లకి పురెక్కించాడు. పగలైతే అందరికీ తెలుస్తుందని ఇద్దరూ కలిసి రాత్రి పూట ఊరు బయట నాటకం డైలాగులు ప్రాక్టీస్ చేస్తున్నారన్న మాట.

"ఎదవన్నర ఎదవల్లారా! తాడూ తమ్మే లేదు ఇద్దరికీ. ఆవజాన పిలగాళ్లు దడుచుకు సత్తంటే నాటకాలాడతార్రా నాటకాలు? తిత్తి దీత్తాం," అని అదిలించి అంతా బయలెల్లారు ఊళ్లోకి.

పోతాపోతా పక్కనే పెద్దింటితో గుసగుసగా అన్నాడు పాండురంగ, "సూశావంట్రా? మన డవిలాగులుకి ఊరంతా అదిరిపోయింది."

## రెండో కృష్ణుడు

లోకంలో కారణజన్ములు కొందరైతే అకారణ జన్ములు మరికొందరు. అందులో ఒకానొక అకారణ జన్ముడు రంగడు. పూవు పుట్టగానే పరిమళిస్తుంది. చిన్నప్పుడు వాళ్లమ్మ- అంటే వాడి చిన్నప్పుడన్న మాట. రచ్చబండ దగ్గర డేరా వేసి తోలు బొమ్మలాట రామాయణం ఆడుతున్నారంటే వెళ్లింది. వెళ్లిందిగానీ నిద్ర ఆపుకోలేకపోయింది. ఏ అపరాత్రో మెలుకువ వచ్చి

పక్కన చూస్తే రంగడు అట్లాగే గుడ్లప్పగించి- కేతిగాడు, బంగారక్క హాస్యంతో సహా-బొమ్మలాట చూస్తూనే ఉన్నాడు. కొన్నాళ్లకి బ్రహ్మంగారి నాటకమైనా అంతే. వేకువజాముకి సిద్ధయ్య అడివిలో 'దారీ తెల్పర వీరాబ్రహ్మం' అని పాడుతుంటే, అందరూ జోగుతుంటే  రంగడు మాత్రం ఆవజాన చూస్తూనే ఉండేవాడు.

ఊళ్లో వినాయకచవితి, శ్రీరామనవమి పండగలప్పుడూ వాడికి హుషారుగా ఉండేది. శివరాత్రికి ప్రభలు కడితే వాటి వెంటబడి కోటప్పకొండ తిరనాళ్లకి వెళ్లేవాడు. వెళ్లి వచ్చినాక, 'క్లెక్లె! ఎంత జనమో! సినుకు నేలమీన పడదు. అంత పిక్కటి బిర్రుగా ఉంది,' అని రచ్చబండ దగ్గర వివరించేవాడు.

అందరూ పెద్దవాళ్లు అనుకున్నట్టే అవుతారా? ఎవరయ్యేది వాళ్లవుతారు. రంగడూ అంతే. తండ్రి చిన్నప్పుడే పోయాడు. చదువు గుంటపూలు పూసింది. పదెకరాల పొలం. కొంతకాలం మేనమామ బాగోగులు చూశాడు. ఆ తర్వాత పెత్తనం పాండురంగ మూర్తి చేతికొచ్చింది. అయితే ఎన్నేళ్లు వ్యవసాయం చేసినా గానుగెద్దు బతుకే గదా అనుకొన్నాడు. వ్యవసాయం కన్న రంగస్థల వ్యవసాయం మిన్న అనే నిర్ణయానికి వచ్చాడు. సావాసగాడు పాపారావుతో కలిసి చర్చించాడు. పొలం కౌలుకిచ్చాడు.

వాళ్లమ్మ గోల పెడతానే ఉంది, "ఇట్టయితే ఎట్టరా నాయనా? సచ్చి ఏ లోకానున్నాడో మీ నాన, యవసాయమంటే పాణం. కాత్తె పొలం సంగతి పట్టిచ్చుకోరా," అని.

"హుం, గానిగెద్దూ నేనూ ఒకటేనా?" అన్నాడు రంగడు.

ఒక శుభ ముహూర్తాన ఊళ్లో ఉన్న 'వెంకటేశ్వర నాట్యమండలి' వాళ్లని కదిలించాడు. నేనూ మంచి నటుడినని నిరూపించుకుంటానని నమ్మకంగా చెప్పాడు. "షణ్ముఖి అంత కాకపోయినా పీసపాటి మాత్రం చెయ్యలేనా?" అన్నాడు ధీమాగా.

నాట్యమండలి మాత్రం వాడి నమ్మకాన్ని నమ్మకుండా చిన్నపాటి పరీక్ష పెట్టింది. "కురుక్షేత్రం' నాటకం వెయ్యబోతున్నాం, అందులో 'చెల్లియొ చెల్లకో' పద్యం పాడు, చూద్దాం," అంది.

అప్పటికే రంగడు 'రామాంజనేయ యుద్ధం'లో ఆంజనేయ పాత్రధారి లక్ష్మణరావు పాడిన 'శ్రీరఘు రామం...' పద్యం గట్రా ప్రాక్టీసు చేశాడు. లక్ష్మణరావు గొంతులో ఆరున్నొక్క శృతి రంగడి గొంతులో చిన్నగా ఒకటిన్నరకి దిగిపోయినా సత్రకాయ మాత్రం ఆకాశాని కెత్తేశాడు, 'అన్నాయ్! నీ ముందు ఆ మనగాళ్లంతా దిగదుడుపే' అని.




ఆ బిర్రుతో నాట్యమండలిలో పద్యం అందుకున్నాడు రంగడు. 'తమకు చేసిన యొగ్గులు సైచి రందరున్ తొల్లి, గతించె' అన్నచోట 'తల్లి గతించె' అన్నా నాట్యమండలి సహించింది. కాని కాఫీ రాగాన్ని టీ రాగంగా మార్చిన కర్ణ కఠోరాన్ని మాత్రం బొత్తిగా భరించలేకపోయింది. 'అట్టయితే పోనీ పద్యాలు లేని

కారెక్టర్ ఇయ్యరాదా? సూపిస్తా నా తడాఖా' అని అడిగాడు రంగడు. సరే, నాటకానికి ముందు దుర్యోధనుడి 'మయసభ' ఏకపాత్రాభినయం పెడదాం, దాన్లో నాలుగు డైలాగులు కంఠతా పట్టి చెప్పమంది నాట్యమండలి.

'ఔరా! ఏమి యీ మయుని రచనా చమత్కృతి' అనే వాక్యం ఎన్నిసార్లు పలికినా 'రచనా మచకృతే' అయ్యింది గానీ 'చమత్కృతి' కాలేకపోయింది. దాంతో వాడిమీద వాడి నమ్మకం, నాట్యమండలి విశ్వాసం రెండూ వమ్మైపోయినయ్. అయినా స్టేజీ ఎక్కిస్తే చాలు, నాటకానికి చందా ఇస్తాననటంతో నాటక ప్రదర్శనలో తెరవెనక ప్రాంప్టింగ్‌కి, తెర లాగటానికీ ఒప్పందం కుదిరింది. రంగస్థలం మీద రంగడి అరంగేట్రం అది!

## మూడో కృష్ణుడు

'అనగ నగ రాగ మతిశయిల్లుచునుండు' అని వేమన భవిష్యత్తులో రంగడిని దృష్టిలో పెట్టుకొనే అన్నాడన్నమాట. 'బొత్తిగా నోరు తిరగని పౌరాణిక నాటకాలు మన ఒంటికి సరిపడవులే' అనుకొన్నాడు అయినా 'అర నిమిషం పద్యం, ఆరు నిమిషాల రాగం తప్ప పౌరాణికాల్లో ఏముందన్నాయ్?' అని వత్తాసు పలికాడు సత్రకాయ. ఆమైన గుంటూరు వెళ్లి జిన్నా టవర్ సెంటర్లో పాత పుస్తకాల కొట్లో సాంఘిక నాటకాల పుస్తకాలు కొన్నాడు. *రంగూన్ రౌడీ, లంకెల బిందెలు, తొలకరి, అన్నాచెల్లెలు, కులం లేని పిల్ల, రక్తజ్వాల*- ఇట్లాంటి పుస్తకాలతో ఇంట్లో ముందు గది నిండిపోయింది. డైలాగులు బట్టీపట్టటం, అద్దం ముందు ప్రాక్టీసు చెయ్యటం- రోజంతా ఇదే పని. పెళ్లాం వచ్చి 'ఏమండీ' అని పిలిచినా లేదు. పిల్లది 'నానా' అని దగ్గరికి వచ్చినా లేదు. నాట్యమండలి చిన్నా పెద్దా వేషాలు ఇవ్వటం మొదలైంది. నాటకాల్లో పాత్రధారులకు సూచనకై బ్రాకెట్లలో కొన్ని మాటలుంటాయి కద. అంటే (తనలో), (ఆవేశంగా), (పక్కకి తిరిగి)- ఇలాంటివి. వాటితో సహా కంఠతా పెట్టి చెప్పే నేర్పు అలవడింది రంగడికి. పట్టుదలతో ఒక్క ఏడాదిలో అ-ఆ ల నుంచి, క-ఖలదాకా వచ్చాడు.

నాట్యమండలి చాన్నాళ్లు బాగానే సాగింది. ప్రతి నాటకానికీ పాత్రధారులు వాళ్ల వాళ్ల డైలాగులు కంఠస్థం చేసినాక ప్రదర్శనకి ముందు పదేసి రోజులు రిహార్సల్ సాగేది. ప్రదర్శన రెండు మూడు రోజులు కద్దనగా హీరోయిన్ పాత్రధారిణి ఊళ్లోకి దిగేది. నాటకంలో ఆ పాత్ర పోర్షన్ ముందుగానే అందిస్తారు. ఆమెకి, తోడుగా వచ్చిన చెల్లికో, భర్తకో ఆతిథ్యం ఇవ్వటం అనే హక్కు సంపాదించాడు రంగడు. ఆమెకి ఏ మాత్రం లోటు రానియ్యకుండా రాచమర్యాదలు చేసేవాడు. ఒకసారి అంతంత మర్యాద లకి చిన్నపాటి కృతజ్ఞత కూడా లేనందుకు రంగడి మనస్సు గాయపడింది. దానికి నాటక ప్రదర్శనలోనే బదులు తీర్చుకోవాలనుకున్నాడు.

'కులం లేని పిల్ల' నాటకం. ఆకుపచ్చ ఉలిపిరి కాగితాలమీద కరపత్రాలు. చుట్టుపక్కల ఊళ్లల్లో రిక్షాబండి మీద మైకులో ప్రచారం. ఆరోజు ఊళ్లో అద్భుతమైన సాంఘిక నాటక ప్రదర్శన. ఇక్కడ 'అద్భుతమైన' ఎందుకంటే నాటకంలో జరిగే అద్భుతాల కన్న పైయెత్తున జరిగే అద్భుతాలు ఇంకొన్ని ఉంటాయి. ఆ నాటకంలో రంగడిది కథానాయిక ఇంట్లో నౌకరు వేషం. నేను నౌకరు వేషం వెయ్యటం ఏంటి? అని మొదట్లోనే వాడు అభ్యంతరం పెట్టాడు. అయితే కథలో ఉప కథానాయకుడు మారు పేరుతో, మారు వేషంతో ఆ ఇంట్లో నౌకరుగా చేరతాడని చెపితే సరేనన్నాడు. అయితే రిహార్సల్స్ జరిగిన చివరి రెండు రోజుల్లో- అంటే తెనాలి నుంచి దిగిన హీరోయిన్ వేషధారిణి రిహార్సల్‌లో పాల్గొన్న రోజుల్లో అన్నమాట- వాడి ప్రవర్తన ఎందుకో దురుసుగా మారింది. ఏం జరిగిందనేది ఎవరికీ అర్థంకాలా.

తీరా నాటకం రంగమెక్కింది. కథ రసవత్తరంగా

సాగుతుంది. కథ మధ్యలో వీధిలో ఏదో గొడవ జరుగుతుంది. అప్పుడు కథానాయిక నౌకరుతో 'బయటేదో అల్లరి జరుగుతున్నట్టు ఉంది. అదేంటో తెలుసుకురా' అంటుంది. 'అలాగేనమ్మా!' అని ఆ పాత్రధారి తెర చాటుకు వెళ్లి, తిరిగి వచ్చి ఫలానా గొడవ జరుగుతుందని చెప్పాలి.

యథాప్రకారం హీరోయిన్, "బయటేదో అల్లరి జరుగుతున్నట్టుంది. అదేంటో తెలుసుకు రా," అంది. రంగడు ఉలకలేదు. పలకలేదు. ఆమె మళ్లీ హెచ్చరించింది. వాడు కళ్లెర్ర జేసి, 'నేను వెళ్లను, నువ్వే వెళ్లి చూసుకో,' అన్నాడు. హీరోయిన్ బిత్తరపోయింది. అనుభవజ్ఞురాలు కావటాన తేరుకొని నిదానంగా, సమయస్ఫూర్తిగా, 'చెప్పిన మాట వినాలి. అదేంటో వెళ్లి చూసి రా కాస్త,' అన్నది. 'ఒకసారి చెపితే అర్థం కాదా? వెళ్లనంటే వెళ్లను. మాటంటే మాటే. కావాలంటే నీ యారోని వెళ్లమను,' అని బిగదీసుకున్నాడు. ప్రేక్షకుల్లో కేరింతలు. వేగంగా తెర వాలింది.

"ఏంట్రా సంగతి? ఏమొచ్చిందిరా నీకు?" అని నిగ్గదీశాడు డైరెక్టరు.

"ఏందా? నిన్నగాక మొన్నొచ్చింది ఇంతోటి హీరోయిన్. రిహార్సల్‌లో ఆ సుబ్బిగాణ్ణేమో 'బావా' అంటదా? మా యింటో మెక్కుతూ నన్నేమో 'అన్నా!' అంటదా? నాకు అవమానం అయిపోయింది. ఈ సంగతేందో తేలితేగాని స్టేజీ యెక్కను," అని భీష్మించాడు.

విషయం బోధపడింది. హీరోయిన్ తేరుకొంది. నవ్వుతూ, "ఇంతోటిదానికా ఈ చిందులు? దానికేం బావా! అట్టాగే పిలుస్తా. దా, నువ్వు లేకపోతే స్టేజీ చిన్నబోద్ది," అని సవరదీసింది. రంగడు శాంతించి, లేచి, నాటక ప్రదర్శన రక్తి గట్టించాడు. ఇట్లాంటి అద్భుతాలు బోలెడన్ని.

పొలం మీద ఆదాయం తగ్గిపోతున్నా, కూతురు పెద్దదవుతున్నా పాండురంగమూర్తి ధోరణిలో మార్పేమీ రాలా. 'ఎందుకురా నీకీ నాటకాలు? కూటికా, గుడ్డకా? ఇల్లూ వాకిలీ పట్టకుండా రాత్రిం బగళ్లు ఇదే ధ్యాసా?' అని పెద్దవాళ్లు జోడం చేస్తే, 'సందడి కావాలి మావా! ఉలుకూ పలుకూ లేకుండా ఎవరి దారిన వాళ్లుంటే ఎట్టాగ?' అనేవాడు. ఈ సందట్లో నాలుగెకరాలు ఊడ్చుకుపోయింది.

## నాలుగో కృష్ణుడు

పాండురంగడి మరో పేరు పట్టు వదలని విక్రమార్కుడు. 'వెంకటేశ్వర నాట్యమండలి' ఆగిపోయినా తను మాత్రం ఆగిపోలేదు. మెల్లమెల్లగా ఊళ్లోనూ, చుట్టుపక్కల ఊళ్లలోనూ మంచి నటుడుగా వాడి పేరు మారుమోగింది. ఇక వెనక్కి తిరిగి చూడకుండా 'పరమేశ్వర నాటక సమితి' స్థాపించాడు. దానికి వాడే అధ్యక్షుడు. సత్రకాయ పాపారావు సెక్రటరీ. ఇంట్లోనే ముందు గదిలో నాలుగు కాళ్ల టేబుల్‌తో, మూడు కాళ్ల కుర్చీతో చిన్నపాటి ఆఫీసు ఏర్పాటుచేశాడు. అలమార్లన్నీ *పాండవోద్యోగ విజయాలు, బాల నాగమ్మ, వరవిక్రయం, చింతా మణి, అల్లూరి సీతా రామరాజు, రక్తకన్నీరు, పల్లె పడుచు, దొంగ వీరడు, లంకెలబిందెలు, కీర్తిశేషులు, నటనాలయం* మొదలైన నాటక పుస్తకాలతో నిండిపొయ్యాయి. చిన్నా చితకా ఎమెచ్యూర్ నటులకి శిక్షణ కూడా ఇచ్చేవాడు.

ఒకేపు రత్తమ్మ గోల పెడుతూనే ఉంది, 'కూతురు పెద్దమనిషయ్యె, దాని పెళ్లి సంగతి పట్టిచ్చుకోవు, పొలం గాలికి వదిలేశావు గదరా,' అని. అది చెవిటివాడి ముందు శంఖమే అయ్యింది. పెద్దవాళ్లు చెపితేనన్నా వింటాడేమోనని బాబాయి వరసయ్యే పెద్దమనిషిని పిలిపించింది. నాలుగు సుద్దులు చెప్పి, 'అప్పుడే నాలుగెకరాలు ఊడ్చేసినట్టుండావుగా?' అన్నాడాయన. 'ఎక్కడిది బాబాయ్! ఐదెకరాలే,' అన్నాడు రంగడు నిమ్మళంగా. 'ఈడు బాగుపడితే నా చెవి కోయిచ్చుకుంటా,' అని ఆ పెద్దాయన విసురుగా కండవా దులిపి లేచిపోయాడు.

నాటక సమితి నటీనటులంతా దాదాపుగా

ఊళ్లోవాళ్లే. ఒకళ్లిద్దరు పక్క ఊళ్లో వాళ్లు. నాటకసమితి తనదే అయినా నాటకాల్లో హీరో పాత్ర తనే వెయ్యా లని అనుకొనేవాడు కాదు రంగడు. కొన్నిసార్లు సహాయ పాత్రలే. హీరో యిన్ పాత్రధారిణి మాత్రం ఏ సభా రంజనో, తిరుపతి కుమారో తెనాలి నుంచి రావాల్సి ఉండేది. సొంత ఊళ్లోను, వేరే ఊరివాళ్లు అడిగితే అక్కడా నాటక ప్రదర్శనలుండేవి.




ఏడాదిలో ఏడెని మిదిసార్లైనా 'పారాబ్రహ్మ (పరబ్రహ్మ) పరమేశ్వర పురు షోత్తమ సదానంద' ప్రార్థన పాడాల్సిందే. (కాకపోతే రంగడు మాత్రం గొంతు కలిపే వాడు కాదు.) మొత్తం మీద మూడు నాటకాలు, ఆరు ప్రదర్శనలుగా ఒక వెలుగు వెలిగాడు శ్రీమాన్ పొన్నె గంటి పాండురంగమూర్తి. నాటకానికి ముందు అతను స్టేజి మీదకి రాగానే 'మీ రంగ మార్తాండ పాండురంగ అంగరంగ వైభవంగా రంగస్థలం' ఎక్కాడు అని ప్రాసయుక్తంగా అనౌన్స్ చేసేవాడు అసిస్టెంట్ పాపా రావు. అప్పుడు తన ఆశయం వెల్లడించేవాడు రంగడు.

"సోర సోరీమణులారా! (ఆ తత్తరపాటులో 'ద' పలికేది కాదు) నాకేందో నాటకాల పిచ్చి అంటారంతా. ఇట్టా జనం అందర్నీ ఒక్కచోట చూట్టమే నాకిస్టం. అందుకే ఈ ఏషాలన్నీ. మన సాంఘిక నాటకాల్లో మంచి నీతి ఉంటది. అది తెలుసుకోండి."

ప్రతి నాటకంలో డైలాగులూ పాండురంగడికి కంఠస్థమే. ప్రాంప్టింగ్ అవసరం ఉండేది కాదు. 'చెరప కురా చెడేవు' నాటకంలో ఒక వాక్యం మాత్రం పదే పదే గుర్తొస్తుండేది. 'మనుషుల మనస్సులు బండబారి ఎండిపోయిన ఈ కాలంగాని కాలంలో ఒకే ఒక్క భయంకర తుపాను కోసం ఎదురుచూస్తున్నా.'

**ఐదో కృష్ణుడు**

రంగడి పని నాటకాలకే పరిమితం అనుకుంటే పొరపాటు. నాటకాల వ్యవహారం గట్టిగా ఐదారు నెలలే- గట్టిగా మాఘమాసం మొదలు ఆషాఢం దాకా. జనవరి నుంచి జూన్ దాకా. అప్పుడైతే జనానికి పొలం పనులు ముగిసి కాస్త తీరిగ్గా ఉంటారు. అయితే మధ్య మధ్య ఎవరైనా అడిగితే బయటి ఊళ్లల్లో నాటక సమాజం వెళ్లి ప్రదర్శన యిచ్చేది. ఎవరినో ప్రదర్శన ఖర్చులు అడిగి లేదా టికెట్లు అమ్మి నాటకం వెయ్యటం రంగడికి బొత్తిగా గిట్టదు. అది కళా విక్రయం తప్ప కళాసేవ కాదని వాడి ఉద్దేశం. కాస్తో కూస్తో ఔత్సాహిక నటులు డబ్బులు వేసుకొనేవాళ్లు. తక్కినదంతా రంగడే భరించేవాడు.

ఆషాఢ మాసంలో వానల్లేక తొలకరి కాకపోతే ఊళ్లో కుర్రకారుని లేవదీసేవాడు రంగడు. ఊరికి పడమట పోలేరమ్మకి నూటొక్క బిందెల నీటితో అభిషేకం, పొంగళ్లు, పూజలు చేయించేవాడు. సాయంత్రానికి మబ్బు చేసి కాస్త వాన పడిందంటే ఆ ఘనత వాడి ఖాతాలో చేరిపోయేది.

పంటలు వచ్చే తరుణంలో హరికథలో, బుర్ర కథలో జరిగేవి. వారం రోజులపాటు రచ్చబండ దగ్గర రామాలయం మండపంలో కథలు సాగేవి. వాటికి మహారాజ పోషకుడు రంగడే. ఒకసారి రుంజ కళా కారులు ఊళ్లోకి వస్తే వాళ్లకి పారితోషికం ఇచ్చి వాద్యం ఏర్పాటు చేయించాడు. ఆ రాత్రి అద్భుతమైన రుంజ వాద్య ధ్వనులతో ఊరంతా దద్దరిల్లింది. ఇలాంటి చేష్టల్తో రంగమార్తాండ పేరు చుట్టుపక్కల ఊళ్లల్లో

మారుమోగిపోయింది.

ఒకరోజు సాంఘిక నాటకాలమీద యూని వర్సిటీలో పరిశోధన చేస్తున్న ఒక కుర్రాడు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా పెదపాడుకు వచ్చాడు. వచ్చి నప్పుడూ చెప్పాడు పాండురంగ.

"నాకెందుకో మొదటినుంచీ జనాన్ని సూస్తే కుశాలగా ఉంటది. రిహార్సిల్ రోజుల్లోనే ఎంత మందిమి కలుస్తాం? నటీనటులేనా, డైరెట్టరేనా, హార్మోణీవాడేనా, మా సత్రకాయేనా, సోడాలవాడేనా, టీలిచ్చేవాడేనా- సందడే సందడి. ఇంక నాటకం రోజు చెప్పే పనేలేదు. ఈ ఊరు వాళ్లేంది, పొరుగూరు వాళ్లేంది, జనమే జనం. అంతమందిని చూస్తుంటే ఒళ్లు పొంగిపోద్ది."

"చింతామణిలాంటి పాప్యులర్ నాటకాలు మీరెందుకు వెయ్యటం లేదు?" అని అడిగాడు పరిశోధకుడు.

"అర్వపల్లి సుబ్బారావులాంటి వాళ్లు భ్రష్టు పట్టించింది చాలదా?" అని ఎదురుప్రశ్న వేశాడు రంగడు.

"పోనీ దేశభక్తి నాటకాలు?"

"వచ్చే నెల్లో అల్లూరి సీతారామరాజు ఆడ తన్నాం, చూసెల్లండి."

పరిశోధక విద్యార్థి తన సిద్ధాంతవ్యాసంలో ఇట్లా నమోదు చేశాడు: 'పెదపాడు గ్రామానికి చెందిన పొన్నెగంటి పాండురంగమూర్తికి డిగ్రీలు లేకపోయినా కళానైపుణ్యం తెలుసు. మనుషుల్ని కలపటమే కళా ప్రయోజనం అని తెలుసు. రకరకాల కారణాలతో సమాజం విచ్ఛిన్నమవుతున్న ఈ కాలంలో ఇటువంటి కళాకారుల అవసరం చాలా ఉంది. సామూహిక శబ్దం కోసం తెలిసో, తెలియకో అతను కొంత సందడి చేస్తున్నాడని చెప్పవచ్చు.'

అది చదివి విన్పించినప్పుడు పాండురంగ చెప్పాడు, "అయ్యన్నీ మనకు తెలవ్వు. తెలిసిందల్లా నాటకాల యవారమే. వాటిల్లో మంచీ సెబ్బరా సూస్తాం."

### ఆరో (ఆరిన) కృష్ణుడు

రోజులన్నీ ఒక రకంగా సాగవు. క్రమక్రమంగా 'పరమేశ్వర నాటక సమితి'లో తేడాలు వచ్చాయి. తీరా నాటకం సమయానికి ముఖ్య పాత్రధారి- ఏదో కారణంతో ఎగ్గొట్టటం, ఇంకో నటుడు తాగి వచ్చి స్టేజీ మీదే తందనాలు ఆడటం- ఇట్లాంటి కారణాలతో రంగడికి తలనెప్పులు మొదలయ్యాయి. టీవీలు వచ్చినాక నాటక ప్రదర్శన లకి ఆదరణ తగ్గింది. కళా సేవలో పొలం, పుత్ర హరిం చుకుపోగా కూతురు పెళ్లి చేసేపాటికి అప్పుల పాల య్యాడు రంగడు.




తల్లి కాలం చేసింది. ఒకానొక నాటకం సంద ర్భంలో హీరోయిన్‌కి, రంగడికీ మధ్య ఏదో ఉందని పుకారు లేచింది. భార్య కోపంతో పుట్టింటికి పోయింది. కూతురు కోప్ప

డింది. జనం అలవాటుగా చెవులు కొరుక్కున్నారు. మూతబడ్డ 'వెంకటేశ్వర నాట్యమండలి' వాళ్లే అసూయతో ఈ పని చేసి ఉంటారని వినికిడి. నాటకాలరాయుళ్లు రకరకాలుగా ఉంటున్నా రంగడి చాదస్తం తాగుడు, తిరుగుడు జోలికి మాత్రం పోలేదని తెలిసినవాళ్లకి తెలుసు.

ఏమైతేనేం, మెల్లమెల్లగా పాండురంగ మూర్తిలో ఒకప్పటి జీవకళ చచ్చిపోయింది. 'అర యంగా కర్ణుడీల్గె ఆర్వుర చేతన్' అన్నట్టు రకరకాలుగా దెబ్బతిన్నాడు.

"అన్నాయ్! కాలం మారింది. ఇంక మనం కొట్టు కట్టెయ్యటం మంచిది," అన్నాడు సత్రకాయ.

"లేకపోతే యింకా మునిగిపోతాం బావా!" అన్నాడు తోటి నటుడు ప్రకాశరావు. సన్నగా తలూపాడు రంగడు.

'పరమేశ్వర నాటకసమితి' మూలన బడింది. ఇప్పుడెవరైనా ఊళ్లోకి వస్తే రచ్చబండ దగ్గర అరుగు మీద ఎవరితోనూ సరిగ్గా పలక్కుండా దిగాలుగా కూర్చున్న కొడిగట్టిన దీపం మల్లే ఒక మనిషి కని పిస్తాడు. ఎవరన్నా నాటకాల గురించి కదిలిస్తే తనకు బాగా యిష్టమైన డైలాగు చెపుతాడేమో.

'మనుషుల మనస్సులు బండబారి ఎండి పోయిన ఈ కాలంగాని కాలంలో ఒకే ఒక్క భయంకర తుపాను కోసం ఎదురుచూస్తున్నా.'

*ఆకాశవాణి, విజయవాడ, 05-12-2019*
*చినుకు మాసపత్రిక, మార్చ్ 2020*



***Sreeja Pendyala***
9th Class
St.Joseph High School
Pattikonda, Kurnool District





# నెపోటిజమ్.... ఎక్కడైనా అదే ప్రాబ్లమ్!

శ్రీ అట్లూరి జలపతి

***నె**పోటిజమ్ ...*

*ఇది ఇప్పుడు ఇండియాని ఊపేస్తోన్న పదం. తెలుగులో చెప్పాలంటే బంధుప్రీతి. దీనికి కారణం... సుషాంత్ సింగ్ రాజపుత్ ఆత్మహత్య.*

*అందగాడు... నటన తెలిసినవాడు... సగటు మధ్యతరగతి వాడి విజయాలకు ప్రతీకగా నిలిచినవాడు... సుషాంత్. 34 ఏళ్ల యంగ్ ఏజ్ లో బలవంతంగా ఉరి వేసుకోవాల్సి రావడం అందర్నీ కలిచివేసింది. సుషాంత్ మరణంతో బాలీవుడ్‌లో రాజ్యమేలుతోన్న అరాచక వ్యవస్థపై దృష్టి పడింది. ఎటువంటి గాడ్ ఫాదర్‌లు లేకుండా సినిమా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన హీరోలకి ఎంతటి కష్టాలు ఉంటాయో జనాలకి తెలిసిందిప్పుడు. సక్సెస్ ఉన్న హీరోలు అయినా ... 'అవుట్ సైడర్'లకి చాలా ఒత్తిడులు ఉంటాయి అని పూసగుచ్చినట్లు అర్థమైంది ప్రతి ఒక్కరికి. అదే నెపోటిజమ్ వల్ల వచ్చిన చిక్కు.*

*హీరోయిన్లకి అవకాశాలు కావాలంటే 'కాంప్రమైజ్' కావాల్సిన పరిస్థితి చిత్రసీమలో ఉందన్న విషయం పల్లెటూరి వాళ్లకి కూడా తెలిసేలా చేసింది 'మీ టూ' ఉద్యమం. ఆ వివాదం పూర్తిగా సద్దుమణగకముందే 'నెపోటిజమ్' గురించి తెలిసొచ్చింది. అమ్మాయిలకి కాస్టింగ్ కౌచ్ సమస్య. అబ్బాయిలకు 'నెపోటిజమ్' ప్రాబ్లమ్. బాలీవుడ్‌లో అవుట్ సైడర్ ల కష్టాలు ఇవి. సుశాంత్ సింగ్ మరణం, అతని ఆత్మహత్యకి దారితీసిన కారణాలతో... ఒక్కసారిగా దేశమంతా ఉలిక్కిపడింది. హీరోల కొడుకులు హీరోలు అయితే తప్పేంటి? అని మొన్నటివరకు వాదించిన వారు సైతం ... 'నెపోటిజమ్' మితిమీరితే ఎలాంటి ప్రమాదం ఉంటుందో తెలుసుకున్నారు సుశాంత్ అకాల మరణంతో.*

## టాలీలోనూ ఉంది ఈ లొల్లి!

బాలీవుడ్‌లో కరెంట్ జెనరేషన్ యాక్టర్స్‌లో ఎక్కువ శాతం సినీకుటుంబాల నుంచి వచ్చినవారే. రణ్‌బీర్ కపూర్, టైగర్ ష్రాఫ్, అలియా భట్, సోనమ్ కపూర్, శ్రద్ధ కపూర్, ఆదిత్య కపూర్, అర్జున్ కపూర్... వీళ్లంతా ఇన్‌సైడర్స్. అంటే బాలీవుడ్ కుటుంబాల నుంచి వచ్చినవారు. టాలెంట్‌తో ఫస్ట్ ఛాన్స్ కొట్టిన వాళ్లు కాదు... ఫ్యామిలీ అండతో అడుగుపెట్టినవారే. ఓ ఇర్ఫాన్‌ఖాన్, ఓ ఆయుష్మాన్ ఖురానాలాగా అవకాశాలు పొందేందుకు నానా కష్టాలు పడ్డవారు కాదు. సుషాంత్‌లాగా టీవీ స్క్రీన్ నుంచి వచ్చినవారు అంతకన్నా కాదు. ఇందులో కొందరికి ఈనాటికి ముఖంలో ఎక్స్‌ప్రెషన్స్ పలకవు. కానీ అవకాశాలు వస్తున్నాయి. ఎందుకంటే... అదే ఇన్‌సైడర్‌లకు ఉన్న అడ్వాంటేజ్.

అయితే... ఈ నెపోటిజమ్ కేవలం బాలీవుడ్‌కే పరిమితం కాదు.

ప్రస్తుతం టాలీవుడ్‌లో ఇన్‌సైడర్స్ జాబితా తీస్తే

ఆ లిస్ట్ చాంతాడంతా ఉంటుంది. బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున, జగపతిబాబు వంటి సీనియర్ హీరోల నుంచి ఈ లిస్ట్‌ని మొదలుపెట్టొచ్చు. పవన్ కళ్యాణ్, మహేష్‌బాబు, ఎన్టీఆర్, ప్రభాస్, అల్లు అర్జున్, సాయిధరమ్ తేజ్, వరుణ్ తేజ్, నాగచైతన్య, అఖిల్, అల్లు శిరీష్, నిహారిక కొణిదెల, కళ్యాణ్‌రామ్, కళ్యాణ్‌దేవ్, రామ్ పోతినేని, అల్లరి నరేష్, రానా, సుధీర్‌బాబు, బెల్లంకొండ శ్రీనివాస్, మంచు విష్ణు, మంచు మనోజ్, లక్ష్మీప్రసన్న, నితిన్... వీళ్లంతా తమ తండ్రుల, తాతల, మామల, బాబాయిల వల్ల ఇండస్ట్రీలో సులభంగా ఛాన్స్ కొట్టేసి నిలబడ్డారు. ఆ తర్వాత వచ్చిన స్టార్‌డమ్ లేదా పాపులారిటీ వాళ్ల సొంతమే కానీ ఎంట్రీకి మాత్రం టాలెంట్ కాదు. వారసత్వం అనే కార్డుతో అడుగుపెట్టిన బాపతే.

## ఫ్యామిలీస్ ఫ్యామిలీస్ ఉప్మా

చిరంజీవి కుటుంబం నుంచి ఇప్పటికే ఒక క్రికెట్ జట్టు తయారైంది. ఏకంగా 12 మంది ఉన్నారు మెగా ఇంట్లో నుంచి. నందమూరి నుంచి ఒక అర డజన్, అక్కినేని కుటుంబంలో ఐదుగురు, ఘట్ట మనేని నుంచి ముగ్గురు, దగ్గుబాటివారు ఇద్దరు... ఇలా ఫ్యామిలీస్... ఫ్యామిలీస్ సినిమా ఉప్మా తినేసి బతికేస్తున్నాయి. మొదట్లో హీరోల కొడుకులు హీరోల య్యారు. ఆ తర్వాత మనవళ్ల ఎంట్రీ. కొన్నాళ్లకు దర్శకుల, నిర్మాతల కొడుకుల రంగప్రవేశం. ఇప్పుడు ఫైట్‌మాస్టర్‌ల పుత్రరత్నాలు, మేకప్ ఆర్టిస్ట్‌ల మేన కోడళ్లు, కో డైరక్టర్ కోడళ్లు, తమ్ముళ్లు, బావలు, బావ మరుదులు, ప్రియురాళ్లు, సెకండ్ సెటప్ ఓన్లీ సన్... అంతా వాళ్లే. అంతటా తమవాళ్లకి మేళ్లే.

వీరు వారు అని సందేహంబు వలదు... ఎందెందు వెతికినా అందందు తమవారిని జొప్పించారు. అందరూ తమ బంధుప్రీతిని చూపిస్తున్నవారే.

"ములాయంసింగ్ యాదవ్, ఉద్ధవ్ ఠాక్రే తమ కొడుకులని ఎలా అందలం ఎక్కించాలనుకుంటున్నారో, ధీరుభాయి అంబానీ తమ కొడుకులకి ఎలా వ్యాపారం అందించాడో... ప్రతి తల్లితండ్రులు తమ పిల్లలకి ఆస్తిని అందిస్తున్నారో... సినిమావాళ్లు చేస్తున్నది అదే. మరి ఇందులో నెపోటిజమ్ ఏముంది? తప్పు పట్టాల్సింది ఏముంది?'' అని ప్రశ్నిస్తున్నారు రామ్‌గోపాల్‌వర్మ. "షారుక్‌ఖాన్ తన కొడుకుని హీరోగా చూడాలనుకుంటాడా... పక్కింటి పిల్లాడ్ని హీరో చేస్తాడా?,'' అని తన వాదనని బలంగా వినిపిస్తున్నారు ఆర్జీవి. వర్మ వాదనలో కొంత నిజముంది.

కానీ, తన కొడుకు హీరో కావాలనుకోవడంలో తప్పుపట్టేది ఏమీలేదు కానీ వేరేవాళ్లు ఎవరూ ఎదగొద్దు అనుకోవడం కరెక్టా? ఇతరులు పైకి రాకుండా పరిస్థితులు క్రియేట్ చేస్తే ఆక్షేపించొద్దా? అన్ని వ్యాపారాల్లో, అన్నిచోట్లా లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ ఉన్నప్పుడు... సినిమారంగంలో మాత్రం కొన్ని కుటుంబాల గుత్తాధిపత్యమేలా? జనాలకి ఎవరు నచ్చితే వాళ్లనే చూస్తారు అన్న మాట సత్యమే... కానీ జనాలకి ఛాయిస్ ఇవొద్దా? ఆ 'ఛాయస్' లేని సిట్యుయేషన్‌ని క్రియేట్ చెయ్యడమే ఈ 'నెపోటిజమ్' వివాదం వెనుకున్న కారణం.










## నాని... దేవరకొండ... ఇంకా ఎవరు?

ఒక విజయ్ దేవరకొండ, ఒక నాని, ఒక రవితేజ, ఒక రాజ్‌తరుణ్.. ఇంకా ఎవరు? చనిపోయిన ఉదయ్ కిరణ్‌తో కలుపుకున్నా కూడా... ఏ అండ లేకుండా అడుగుపెట్టి పాపులరయిన వారి నంబర్ హాఫ్ డజన్ కూడా దాటడం లేదుకదా. ఇందుకే 'నెపోటిజమ్' సమస్యపై కంగనా వంటివారు బలంగా గళం విప్పారు. సుషాంత్ మరణంతో ఇప్పుడు అందరి మాట అదే.

మలయాళంలో కూడా పృథ్వీరాజ్, ఫహద్ ఫాజిల్, దుల్కర్ సల్మాన్, వినీత్ శ్రీనివాసన్... ఇలా పలువురు హీరోలు సినీకుటుంబం నుంచి వచ్చిన వారే. కన్నడంలో కూడా రాజ్‌కుమార్ కొడుకులు రాజ్యమేలుతున్నారు. తమిళనాట... విజయ్, సూర్య, ధనుష్, కార్తి, విశాల్, శింబు- లిస్ట్ పెద్దదే. శృతిహాసన్, కీర్తి సురేష్... హీరోయిన్లలలో కూడా ఇన్‌సైడర్‌లదే డామినేషన్. మొత్తమ్మీద, ఇండియాలో ఇప్పుడు అవుట్ సైడర్స్‌కి ఛాన్సులు తక్కువ. ఇన్‌సైడర్‌లకి ఈజీగా అవకాశాలు వస్తున్నాయి.

వారసులుగా అడుగుపెట్టిన వారిలో టాలెంట్ ఉన్నవారు కూడ ఉన్నారు. కాకపోతే, ఏ మాత్రం టాలెంట్ లేకున్నా 'రుద్దుడు' కార్యక్రమంతో నిలదొక్కుకొని, స్టార్స్‌గా స్థిరపడ్డవారు ఎక్కువగా ఉన్నారు. నిజంగా టాలెంట్ ఉన్న సత్యదేవ్, శ్రీవిష్ణులాంటి వాళ్లు స్టార్‌డమ్ సంపాదించాలంటే ఎంత కష్టపడాలి.

అందుకే నెపోటిజమ్ గురించి ఇంత రచ్చ.

## అన్ని వారి గుప్పిట్లోనే...

సులువుగా నటించే ఛాన్స్ పొందడంవరకే ఈ నెపోటిజమ్ పరిమితం కాదు. ఇతరత్రా అడ్వాంటేజ్‌లు కూడా ఈ ఇన్‌సైడర్లకు ఉన్నాయి. సినిమా తీయడం ఎంత కష్టమో, అంతకన్నా కష్టం రిలీజ్ చెయ్యడం. థియేటర్లు సంపాదించడం ఒక ప్రహసనం. మహా మహులకే తలనొప్పి వ్యవహారమది. ఈ ఇన్‌సైడర్లు నటించిన చిత్రాలకు మాత్రం ఈజీగా ఆ పనులు అయిపోతాయి. అల్లు అరవింద్, దిల్‌రాజు, సురేష్ బాబు, సునీల్ నారంగ్... వీరి గుప్పిట్లో ఉంది డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ. థియేటర్లు ఈ నలుగురు చేతిలోనే అధికం. డజను వరకు ఉన్న మెగా ఫ్యామిలీ హీరోలకు థియేటర్ల కొరత ఉండదు. అల్లు అరవింద్, దిల్ రాజు అడ్జెస్ట్ చేస్తారు. నితిన్‌కి వాళ్ల నాన్న సుధాకర్ రెడ్డి, రానాకి సురేష్‌బాబు ఉన్నాడు. ఇలా చెప్పుకుంటూ పోతే... థియేటర్లు సినిమా కుటుంబాల నుంచి వచ్చిన వారికే ఈజీ. స్టూడియోలు వారివే. ఫైనాన్స్ వ్యవస్థ డిట్టో.

అంటే... ఈ హీరోలకి వడ్డించిన విస్తరిలా అన్ని రెడీగా ఉంటాయి. బయటి నుంచి వచ్చినవారికి ఇవేవి అందుబాటులో ఉండవు. ఎదురుతిరిగితే... ఎన్ని రకాలుగా ఇరుకున పెట్టాలో అన్ని రకాలుగా అవకాశాలు ఇండస్ట్రీ పెద్దలకు ఉంటాయి. అందుకే నెపోటిజమ్ అనేది ఒక తీవ్రమైన సమస్యే.

సుశాంత్ బలయ్యినది ఈ ఒత్తిడి మూలంగానే. కంగనాలాంటి వాళ్లు ప్రశ్నలు ఎక్కుపెట్టింది ఇందుకే.

మరి ఈ నెపోటిజమ్ బెడద ఇప్పటికైనా తగ్గుతుందా? కష్టమే. మనిషి భూమ్మీద ఉన్నంతవరకు... 'తమ' వాళ్లకు చెయ్యాలన్న స్వార్థం ఉంటుంది. ఈ దుమారం వల్ల... బయటి నుంచి వచ్చే నటులపై కొంత ఒత్తిడి తగ్గుతుందేమో కానీ నెపోటిజమ్ తగ్గదు. 'కరోనాతో కలిసి జీవించాలిసిందే' అని మన పాలకుల పలుకుల్లా నెపోటిజమ్‌తో అడ్జెస్ట్ అవ్వాల్సిందే. అవుట్ సైడర్లకు కాస్త మెరుగైనా పరిస్థితులు ఏర్పడితే... అదే పదివేలు.




# ఓటిటి సినిమాలా! ఓటి సినిమాలా?

కరోనా దెబ్బకి సినిమా హాళ్లు మూతపడటంతో ఓటిటి లకి ఆదరణ పెరిగిపోయింది. ఇంట్లో కూర్చుని అన్ని రకాల భాషలని ఎక్కడెక్కడి సినిమాల్ని చూసి వాటి మీద ఫేస్‌బుక్‌లోనో ఇన్‌స్టాగ్రామ్‌లోనో లేక ట్విట్టర్‌లోనో వారి వారి అభిప్రాయాలని పంచుకోవడం ఇప్పుడు సర్వ సాధారణంగా మారింది. థియేటర్‌లు మూతపడటం వల్ల చాలా సినిమాలు ముఖ్యంగా చిన్న సినిమా నిర్మాతలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వాళ్లకి ఇది ఒక మంచి అవకాశంగా కనపడింది.

విడుదలకి సిద్ధంగా ఉండి, విడుదల కానీ చిన్న సినిమాల నిర్మాతలు ఈ ఓటిటి వంక చూడటం మొదలుపెట్టారు. సమస్య ఎక్కడ వొచ్చింది అంటే ఇలా విడుదల అయిన సినిమాలు గొప్పగా లేకపోవడం. నిజానికి ఇవి గనక థియేటర్‌లో విడుదల అయ్యి ఉంటే కొన్ని సినిమాలకి అద్దె డబ్బులు కూడా వొచ్చేవి కావు. కాకపోతే ఈ ఓటిటి ఒరిజినల్‌గా తీసిన కొన్ని సిరీస్‌లు మాత్రం ఒక రేంజ్‌లో అద్భుతంగా ఉన్నాయి. ఉదాహరణకి పాతాళలోక్. ఇది ఈ మధ్య వొచ్చినవాటిలోకి అగ్రస్థానంలో ఉంది.




నేను ఈమధ్య చూసిన కొన్ని సినిమాల గురించి నా అభిప్రాయం:

**అమృతారామన్**

ఇది మొట్టమొదటి డైరెక్ట్ ఓటీటి సినిమాగా ప్రమోట్ చేసుకున్నారు నిర్మాతలు. అది అంతవరకే పనికొచ్చింది. రామ్ మిట్టికంటి హీరో చూడటానికి పర్వాలేదు. కానీ చూడగానే ప్రేమలో పడిపోయే అంత ఆ అబ్బాయిలో ఏమీ కనపడలేదు.

నాయికగా వేసిన అమిత రంగనాథ నటనలో చాలా నేర్చుకోవాలి. సినిమా రెండో సగం నిద్రపోయి లేచినా కథ మాత్రం కదలదు. సినిమాలో అన్ని నాసిరకంగానే ఉన్నాయి. యు ట్యూబ్‌కి ఎక్కువ ఓటిటికి తక్కువ ఈ సినిమా. థియేటర్‌లో విడుదలయి ఉంటే వారం ఆడడటం గొప్ప ఈ సినిమా.

### పొన్నగల్ వండాల్

ఇది జ్యోతిక లాయర్‌గా నటించిన తమిళ సినిమా. ఈ సినిమా విడుదలకి ముందు జరిగిన రచ్చ ఒక రేంజ్‌లో ఉండి మంచి పబ్లిసిటీ తీసుకువొచ్చింది. ఇది మొదటి ఓటిటి తమిళ సినిమాగా ప్రచారం చేసుకున్నా కానీ దీనికంటే ముందుగా వైభవ్‌రెడ్డి నటించిన ఆర్‌కె నగర్ ముందు విడుదల అయ్యింది. అది ఒక జానర్ ప్రేక్షుకుల కోసం తీసిన లో బడ్జెట్ సినిమా. అందువల్ల ఎక్కువగా ప్రచారం జరగలేదు. పొన్నగల్ సినిమా మొత్తం జ్యోతిక చుట్టూ తిరుగుతూ కదలని కథతో కొన్ని సమయాలలో విసుగు తెప్పి స్తుంది. సినిమాకి క్లైమాక్స్ బాగా వీక్. మొత్తం మీద పర్వలేని సినిమా.

### గిల్టీ

ఇది హిందీ సినిమా. మీ టూ ఉద్యమ నేపథ్యం గా సాగుతుంది. సినిమాలో బాగున్నది




కైరా అద్వానీ నటన, కెమెరా. సినిమా ఎత్తుగడ బాగుంది. ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఎపిసోడ్‌లుగా రావడం బాగుంది. మిగిలిన సినిమా బాగాలేదు. మంచి కథ నీరసమైన కథనంతో ప్రేక్షకుల సహన పరీక్ష ఈ సినిమా. మీ టూ డోంట్ వాంట్‌తో వాచ్ దిస్ అనిపిస్తే అది మీ తప్పుకాదు.

### రన్

ఇది ఆహా ఛానల్ వారు ఓటిటి కోసమే తీసిన తొలి సినిమా. నవదీప్, పూజిత ముఖ్య తారాగణం. పరమ నాసిరకమైన నిర్మాణ విలువలు. కథాకథనం వాటికి తగ్గట్టే ఉన్నాయి. కొంతలో కొంత నవదీప్ బాగా చేశాడు. అదృష్టవశాత్తు ఇది థియేటర్‌లో విడుదల కాలేదు. మన చేతిలో రిమోట్ ఉండటం ఇంకో అదృష్టంగా చెప్పుకోవచ్చు.

### క్లైమాక్స్

ఇది ఆర్జీవీ సినిమా. అంటే ఈ సినిమాకి తలా తోక ఉండదు అని గ్యారంటీగా తెలుసు కాబట్టి దాని గురించి ఎక్కువగా మాట్లాడను. ఆర్జీవీ ఈ సినిమాకి నిర్మాతను మాత్రమే అని చెప్పినా సినిమా చూస్తే బాబు సినిమాలో కాలు చెయ్యి అన్నీ పెట్టినట్టు కనపడుతుంది. మియా మాల్కోవా తప్ప సినిమాలో చెప్పుకోడానికి చూడటానికి కానీ ఏమీలేవు.

### గులాబో సితాబో

ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణ ఆయుష్మాన్ ఖురానా, సుర్జీత్ సిర్కార్. ఆ పైన అమితాబ్. సినిమా మొదటి భాగం ఓకే . రెండో భాగం పాడిందే పాటరా లాగా కథ కదలకుండా విసుగు తెప్పిస్తుంది. సినిమా లో ఆర్ట్ , కెమెరా ఫస్ట్‌క్లాస్. మొత్తం మీద యావరేజ్ సినిమా.

### పెంగ్విన్- తమిళం / తెలుగు

మహానటి తరవాత కీర్తి సురేష్ సినిమా అనగానే అంచనాలు కొంచం ఎక్కువగానే ఉన్న



సినిమా. దానికితోడు కార్తీక్ సుబ్బరాజు ప్రొడ్యూసర్ అనేప్పటికి ఈ సినిమా థ్రిల్లర్ జానర్ అని జనాలు కొంచం ఎక్కువగానే ఎదురుచూశారు. సినిమా ఎత్తుగడ, ఇంటర్వెల్‌లో వచ్చే ట్విస్ట్ బాగుంది. అక్కడనుంచి కథ జీళ్లపాకంలాగా కదలదు. చెడగొట్టిన క్లైమాక్స్‌తో సినిమా ని కొంతవరకు నీరుగార్చారు. కీర్తి సురేష్ నటన కొన్ని చోట్ల బాగుంది కొన్నిసార్లు శ్రద్ధ పెట్టినట్టుగా కనపడదు. కెమెరా బాగుంది. కథలో బోలెడు లొసుగులు. పర్వ లేని సినిమా. ఒకసారి చూడొచ్చు.

### కృష్ణ & హిజ్ లీల

'క్షణం' సినిమాతో అడుగుపెట్టిన దర్శకుడు రవికాంత్ పేరేపు తన రెండో చిత్రంగా... కాంటెంపరరీ లవ్ స్టోరీ తీశాడు. మన తెలుగు దర్శకులకు 'కాంటెం పరరీ' కథ అంటే... హీరో ఒక అమ్మాయితో లవ్‌లో ఉండగానే ఇంకో అమ్మాయితో ప్రేమలో పడి, వారిలో ఎవరిని సెలెక్ట్ చేసుకోవాలో కన్ఫ్యూజ్ కావడమే. ఈ సినిమా స్పెషలిటీ ఏంటంటే... 2001లో విడుదలైన 'బద్రి' సినిమా పాయింట్‌కి సెక్స్, బ్రేకప్ వంటి నేటి థీమ్స్ యాడ్ చెయ్యడం.

కొత్తదనం ఆవగింజంత కూడా లేదు. ఈ సినిమా థియేటర్లో చూస్తే ఎలా ఉండేదో చెప్పలేం కానీ... నెట్ ఫ్లిక్స్‌లో కాబట్టి... కొంతవరకు ఓకే అనిపిస్తుంది. కథ నడక, కుర్రాడి నడత ఇబ్బంది పెట్టినా... ఈ కృష్ణుడి గోలని భరించొచ్చు. 'కృష్ణ & హిజ్ లైస్', 'ఇద్దరమ్మాయిలతో'... ఈ కథకి అప్ట్ టైటిల్స్.




మొత్తం మీద చూస్తే సినిమాలో సరుకు తక్కువగా ఉన్న సినిమాలే ఓటిటివైపు చూస్తున్న ట్టుగా అనిపిస్తుంది. కాకపోతే ఇకపై కొన్ని మంచి సినిమాలు రానున్నాయి అని వార్త, అనుష్క నటించిన నిశ్శబ్దం, అక్షయ్‌కుమార్ లక్ష్మీబాంబులాంటివి కొన్ని రాబోయే మంచి సినిమాలు అని ఆశిద్దాం. ❋


## యువ రచయితల రచనలకు ఆహ్వానం

***హైస్కూలు, కాలేజి విద్యార్థులైన తెలుగు యువత నుంచి కథలు, కవితలు, వ్యాసాలు ఆహ్వానిస్తున్నాం. తెలుగులో కానీ, ఇంగ్లీషులో కానీ రాయవచ్చు.***

***వివరాలకు:***

*editor@tana.org*

# కొసరి పాటల కొసరాజు



కొసరాజు పేరు వినగానే రైతుజీవితదర్పణాలవంటి గేయాలు, తాత్వికగీతాలు, అజరామర హాస్యగీతాలు, ఇంకా వందలాది పల్లెటూరిపాటలు, జానపదగీతాలు, ప్రబోధగీతాలు సినీ సంగీత ప్రియులకు జ్ఞాపకానికి వస్తాయి.

కొసరాజు రాఘవయ్య గారిని తొలుత సినీరంగానికి తన 'రైతుబిడ్డ ' సినిమా ద్వారా పరిచయం చేసినవారు గూడవల్లి రామబ్రహ్మంగారు. మలిప్రవేశం, చాలా కాలానికి 'పెద్దమనుషులు ' సినిమాతో గానీ జరగలేదు.'పెద్ద మనుషులు', ఆ తర్వాత 'రాజూ పేద' పాటల విజయం, 'రోజులు మారాయి' సినిమాకు దారి తీసాయి. 'రోజులు మారాయి' అఖండ విజయంతో కొసరాజు సినీరంగంలో స్థిరపడ్డారు.

మరో మూడు దశాబ్దాలపాటు, అంటే జీవించి వున్నంతకాలం ఆయన పాటలు వ్రాసినా ప్రథమార్థంలో ప్రధానంగా 1970 ప్రాంతాలవరకూ వచ్చిన కొసరాజు పాటలకు ఉన్న విస్తృతి, వైవిధ్యం, నైగనిగ్యం ఆయనను 'జానపద కవిసార్వభౌమ' బిరుదానికి అర్హుణ్ణి చేశాయి. ఆ పాటలలో మరికొన్నింటిని ఈ వ్యాసంలో చూద్దాం.

## రామారావు నిర్మించిన మరికొన్ని చిత్రాలు

1970 ప్రాంతాలకి తెలుగు సినిమా స్వర్ణయుగం అంతరించి కొంతకాలం అయింది. కొసరాజు గొప్ప పాటలు చాలావరకు ఈసరికి వచ్చేశాయి. ముందు వ్యాసాల్లో చూసిన సారథి, వాహిని, అన్నపూర్ణ, పీఏపీ మొదలైన నిర్మాణసంస్థలకు 70వ దశకంలో కొసరాజు వ్రాసిన పాటలు చెప్పుకోదగ్గవి కనపడవు.

హాస్యగీతాలకు ఆయనను పరిమితం చేయటం, వ్యంగ్య తత్వ దేశీయ జానపద గీతాలు సినిమాల్లో మామూలుగానే తగ్గటం, ఆయన గీతాలకు ప్రాణ ప్రతిష్ట చేసిన ఘంటసాల, జిక్కి, మాధవపెద్ది, రేలంగి వంటి కళాకారుల ప్రభ తగ్గుముఖం పట్టడం, ఇలా ఉన్న పరిస్థితుల్లో 70ల్లో ఎన్టీ రామారావు తీసిన సినిమాలు ఆయనకు ఒక ఆలంబనగా నిలిచాయి.

1970 నుంచి చివరివరకూ, అంటే రాజకీయాల్లోకి వెళ్లే వరకు, ఎన్టీఆర్ కొసరాజుకు తన సినిమాల్లో పెద్దపీట వేసి విరివిగా విభిన్నమైన పాటలను వ్రాయించుకున్నారు.

వేరే సినిమాలలా కేవలం ఒకటో రెండో హాస్య గీతాలు కాకుండా కోడలు దిద్దిన కాపురం (1970)లో అయిదు, కులగౌరవం (1972)లో అయిదు, తాతమ్మ కల (1974)లో ఆరు, వేములవాడ భీమకవి (1976) చిత్రంలో ఆరు పాటలు వ్రాశారు కొసరాజు. ఈ పాటలలో కొన్ని ఈ వ్యాసంలో చూద్దాం.

వరకట్నం తర్వాత రామారావు స్వీయ దర్శకత్వంలో రామకృష్ణ ఎన్ఏటి పతాకంపై తెర కెక్కించిన చిత్రం 'తల్లా పెళ్లామా' (1970). ఈ సినిమాకు కొసరాజు వ్రాసిన బ్రహ్మం తాత చెప్పింది... ఈ పాట సాహిత్యం చూడండి




ఎనిమిది చరణాలున్నా టీవీరాజు స్వరంతో సుశీల కంఠంలో హుషారుగా సాగిపోయే ఈ పాట నందమూరి హరికృష్ణ మీద చిత్రీకరించబడింది.



బ్రహ్మంతాత చెప్పిందీ- నిత్యం జరిగే సత్యమిది
తూచా తప్పక ఇప్పుడు జరిగే నవీన కాలజ్ఞానమిది

నీవాణ్ణే నువు మెచ్చుకోవడం తెలుగుతనమేమి కాదు
నీ తెలివి బైటపడబోదు!
నీవాణ్ణే నువు తిట్టకపోతే తెలుగువాడివే కాదు
॥బ్రహ్మం॥

వోట్లుకోసమై ఊళ్లు తిరగడం దేశం కోసం కాదు!అది
ప్రజాసేవకై కాదు!
ఛాన్సు తగిలితే మంత్రినౌదునను ప్లాను లేకపోలేదు
॥బ్రహ్మం॥

పదవుల కోసం ప్రాకులాడటం ప్రిస్టేజీకి కాదు
మన ప్రజల బాగుకూ కాదు!
హ! పూలదండలిక పడవేమొనను చింత లేకపోలేదు
బ్రహ్మం॥

పంచాయితి ప్రసిడెంటు కావడం గ్రామం బాగుకు కాదు
ఆ ప్రక్కకు బుద్దే పోదు
ఉమ్మడి సొమ్ము భోంచేద్దామను ఊహ లేకపోలేదు
॥బ్రహ్మం॥

బ్రతికున్నప్పుడు నెత్తిన నిప్పులు చల్లడమంటే మోజు
అది సహజంరా యీరోజు
చచ్చిన పిమ్మట శిలావిగ్రహము స్థాపించడమే రివాజు
॥బ్రహ్మం॥

పేకముక్కలూ చేతబట్టితే చీదరించుకొని రానాడు
చీచీ అన్నారానాడు!
క్లబ్బుల్లో పేకాటగాళ్లకే గౌరవమున్నది యీనాడు
॥బ్రహ్మం

బిడ్డల నెక్కువ కన్నతల్లినే భాగ్యవతన్నా రానాడు
సౌభాగ్యవతన్నా రానాడు!
బిడ్డలు లేని గొడ్డురాలికే బహుమతులన్నా రీనాడు
॥బ్రహ్మం॥

ప్రజాక్షేమమే పరమార్థమ్మని ప్రభువులు పలికేరానాడు
పరిపాలించారానాడు
రకరకాల పన్నులు తగిలించి నీతిని చంపారీనాడు
॥బ్రహ్మం॥

సాటి తెలుగువాడి పట్ల సగటు తెలుగువారికుండే ఓర్వలేనితనం సరిగ్గా పట్టుకున్న మొదటి చరణం మరీ బాగుంటుంది. ఇటువంటి పాటలను ఎంతో అభిమానించి 'ఆధునిక పోతులూరి వీర బ్రహ్మం' అని కొసరాజును అభివర్ణించినవారు ఉన్నారు.

తన ఆత్మకథలో కొసరాజు మిత్రులతో కలసి కందిమల్లయ్యపల్లి బ్రహ్మంగారి మఠం దర్శించడానికి వెళ్లిన సంఘటన ప్రస్తావించారు. మఠాధిపతి ముందు వీరిని పట్టించుకోలేదట. కొసరాజు వచ్చారు అని కబురు పంపేసరికి ఆయనే బయటకు వచ్చి 'కొసరాజు గారు మీరా? మీకు బ్రహ్మంగారు అంటే భక్తి. సినిమాలలో నందామయా గురుడ నందామయా, బ్రహ్మం తాత చెప్పింది, శివ గోవింద గోవిందా మొదలైన పాటల ద్వారా ఆయనకు ఎంతో ప్రచారం కల్పిస్తున్నారు' అని సాదరంగా లోనికి తీసుకెళ్లి మర్యాద చేసి, చాలా తక్కువమందికి చూపించే బ్రహ్మం గారి సమాధి నుంచి వెలువడిన కాలజ్ఞానం తాటాకు వ్రాతపతి చూపించి, సమాధి చూసే ఏర్పాట్లు చేయించి, చిరకాల మిత్రుడైనాడట.

తర్వాత రోజుల్లో ఎన్టీ రామారావు బ్రహ్మంగారి చరిత్ర సినిమా తీసినప్పుడు బ్రహ్మంగారి సమాధి దగ్గర కొబ్బరికాయ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. ఆ కార్యక్రమంలో కొసరాజు, మాటల రచయిత కొండవీటి వెంకటకవి కూడా పాల్గొన్నారు. ఆ సమయంలోనే కొండవీటి వెంకటకవిగారిని బ్రహ్మంగారి మఠానికి ఆస్థానకవిగా నియమించే ప్రసక్తి రావడం, ఆయన అంగీకరించడం జరిగిందని కొసరాజు తన ఆత్మకథలో వ్రాసారు.

బ్రహ్మంగారి చరిత్ర సినిమాలో కాలజ్ఞాన తత్వాలు మొదలైన చాలాపాటలు కొసరాజు వ్రాసినవే.

## 2

1970లోనే ఎన్టీఆర్ ఎస్టేట్ పేరుతో రామారావు 200వ చిత్రంగా 'కోడలు దిద్దిన కాపురం' విడుదలైంది.ఈ సినిమాకు కొసరాజు వ్రాసిన అయిదు పాటల్లో మచ్చుకి రెండు చూద్దాం.




మొదటగా 'ఓం సచ్చిదానంద ఈ సర్వం గోవింద' సాహిత్యం చూడండి.

ఈ పాట పాడే దొంగస్వామీజీ వేషధారి (సత్యనారాయణ) పోలీసులను తప్పించుకుతిరిగే ఒక ఘరానా దొంగ. పెద్దింటి వారి మూఢభక్తిని, అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఇంట్లో పాగా వేసి, సొమ్ము, ఇల్లు గుల్ల



ఓం సచ్చిదానంద ఈ సర్వం గోవింద

సత్తులో ఉన్నది యావత్తు చిత్తులో ఉన్నది గమ్మత్తూ
సత్తూ చిత్తని బోధలు చేస్తూ చెయ్యాలె లోక
మరమ్మత్తూ ॥ఓం॥

తీర్థంలోనే ఉన్నది కిటుకూ తీర్థం లేనిదె వ్యర్థం బ్రతుకూ
ఈ పరమార్థం తెలిసినవారికి
బొందితోనే కైలాసం దొరుకు ॥ఓం॥

నమ్మినవారికి ఫలముందీ నమ్మకపోతే ఏముందీ!
నమ్మీ నమ్మని మూఢజనులకూ
మోక్షం దూరంగా వుందీ ॥ఓం॥

ఆత్మలో వున్నది జీవాత్మ జీవాత్మలో వున్నది పరమాత్మ
అంతు తెలియని అయోమయం- ఇష్
అదే అదే బ్రహ్మానందం ॥ఓం॥

చేయడం ఈయన ప్రత్యేకత. ఈయనకు సత్తు, చిత్తు అని ఇద్దరు శిష్యులు.

చిన్న స్వాములకు గంజాయి, పెద్ద స్వాములకు సీమ సరుకు అలవాటు. ఈ విషయాలతోపాటు చివరి చరణాల్లో జనం ఊరికే మోసపోయే మెట్ట వేదాంతం కూడా కాస్త జోడించి సరదా పాట వ్రాశారు కొసరాజు.

మాధవపెద్ది కంఠంలో టి.వి. రాజు సంగీతంలో వింటానికి కూడా బాగుండే పాట.

దొంగస్వాముల వారు కొలువుతీరిన పెద్ద ఇంట్లోనే వంటవాళ్ల ముఠా (రేలంగి కె.వి. చలం మొ॥) మహారాజుల్లా చలాయిస్తూ యథాశక్తి సొమ్ము కైంకర్యం చేస్తుంటారు. వారి మీద చిత్రించిన హాస్యగీతం 'వంట ఇంటి ప్రభువులం పాకశాస్త్ర యోధులం.'

*వంటయింటి ప్రభువులం పాకశాస్త్ర యోధులం*
*అన్నం మీదే అయినా వడ్డించే దాతలం*

*నవనాగరికం యిప్పుడు ముదిరిపోయిందీ*
*ఆడాళ్లకు వంటపని మోటయ్యిందీ*
*వంటవాళ్ల ప్రెస్టేజీ పెరిగిపోయిందీ*
*మనం వండితే గ్రాసం లేకపోతే ఉపవాసం ॥వంట॥*

*మొగుడికి వుడకెయ్యడమే వెగటయ్యిందీ*
*బిడ్డకు వడ్డించడమే అరుదయ్యిందీ*
*పేరుకు వరుసలెగాని ఆపేక్షన్నదేలేదు*
*మనం పెట్టినది భిక్షా అదియే శ్రీరామరక్షా ॥వంట॥*

*అధికారం చలాయించి అదరగొట్టు మంత్రులైన*
*దేశవాళి నాయకుల దివాన్ మహద్దర్లైనా*
*ఆకలి కరకరలాడుతు ఆకుముందు కూర్చుంటే*
*తినేవాళ్ల చెయి కిందా పెట్టే మా చెయి పైనా ॥వంట॥*



చాలాకాలానికి హుషారుగా స్టెప్పులు వేసే రేలంగిని చూస్తాం ఇందులో. కెవి చలానికి తన లేత గళం అరువిస్తూ ఎస్పీ బాలసుబ్రమణ్యం తారస పడతారు.

అన్నం యజమానిదైనా వడ్డించే దాతలం మేమే, ఉడకెయ్యాలన్నా వడ్డించాలన్నా మేం పెట్టిందే భిక్ష, ఎంతవారైనా వాళ్ల చేయి కింద మా చేయి పైన, అని బలి చక్రవర్తి లెవెల్లో చెలరేగిపోతుంటారు వాళ్లు.

పద్మనాభం, సంధ్యారాణి పై చిత్రించిన 'అమ్మ మ్మమ్మ అవ్వవ్వవ్వ ఏం మొగుడివి' బాగానే ఉండే మరో కొసరాజు కామెడీ పాట. ఇది బాలు, ఎల్.ఆర్. ఈశ్వరి పాడారు.

రామారావు నటించిన ఘంటసాల పాట 'చూడర నాన్నా లోకం' కూడా కొసరాజు వ్రాసిందే. ఇందులో ఘంటసాలతో పాటు రామారావు కంఠం కూడా విన పడుతుంది ఉమ్మడి కుటుంబంలో తస్సదియ్య తస్స దియ్య తమాషైన బండి పాటలోలాగా.

## 3




ఎన్టీఆర్ మూడు తరాల- తాత, తండ్రి, కొడుకు పాత్రల్లో త్రిపాత్రా భినయం చేసిన రామకృష్ణ ఎన్ఏటి కంబైన్స్ 'కుల గౌరవం' (1972) అంతకు ముందు కన్నడంలో వచ్చిన 'కులగౌరవ'కు తెలుగు సేత. కన్నడలోలాగే పేకేటి శివరాం దర్శకత్వం, టీజీ లింగప్ప సంగీతం సమకూర్చగా నారాయణ రెడ్డి నాలుగు, కొసరాజు అయిదు పాటలు వ్రాశారు.

కొసరాజు పాటల్లో 'మాతృత్వంలోనే వుంది ఆడజన్మ సార్థకం' రేడియోలో తరచుగా కనబడేది.

ధారాళంగా ఇంగ్లీష్ మాటలు వాడుతూ కాలాను గుణంగా వ్రాసిన 'హ్యాపీ లైఫ్ కావాలి' పిక్నిక్ పాట సరదాగా ఉంటుంది.

హల్లో హల్లో డాక్టర్-టెల్‌మి టెల్‌మి డాక్టర్ ॥హలో॥
బేజారౌతున్నది మనసూ-చూడండి సార్ పల్సు ॥హలో॥

ప్రేమ ప్రేమ అని అవర్సు అవర్సు
కొట్టుకుంటోంది పల్సు
యస్! కొట్టుకుంటోంది పల్సు
వెనకా ముందు ఆలోచించక వెయ్యాలి పెద్ద డోసు
వాట్ యు సే మై పేషెంట్-టెల్‌మి టెల్‌మి పేషెంట్

హల్లో హల్లో డాక్టర్! హ!
వెరీ హాటుగా ఉన్నది బ్రీజూ-రౌజౌతున్నది టెంపరేచరూ
అయోమయంగా ఉన్నది నేచర్
ఏమౌతుందో ఫ్యూచర్ ॥హల్లో॥

పర్వాలేదులే పేషెంట్-నేనిస్తాలే మంచి ట్రీట్‌మెంట్
పక్కన డాక్టరు ఉండగా భయపడడం శుద్ధ దండగ
నో ఫియర్స్ మై పేషెంట్ బి ఫ్రీ లవ్‌లీ పేషెంట్

నీ చేతులో వుంది ప్రాణం - ఏం చేసిన నీదే భారం

నోనోనో మై పేషెంట్
వెయిట్ ఫర్ టైమ్ అండ్ సీజన్
కావాలి నాన్న పర్మిషన్

ఇదే మోస్తరుగా, మూడోతరం కుర్రజంట పాడుకునే యుగళం 'హల్లో హల్లో డాక్టర్ టెల్ మీ టెల్ మీ డాక్టర్' సాహిత్యం చూడండి.

ఈ పాటలో తెలుగు ఇంగ్లీషు కలగలిపి వాడిన అంత్యప్రాసలు హుషారు కలిగిస్తాయి. ఇప్పుడు త్రివిక్రమ్ లాంటి రచయితలు వాడే పంచ్ డైలాగులకు ఫార్ములా కొత్తదేం కాదు.

కులగౌరవం సినిమాకు కొసరాజు వ్రాసిన మిగతా రెండు పాటలు 'కులం కులం అంటావు', 'ఇంతే ఇంతే ఇంతేలే నీ డాబు దర్పం ఇంతేలే' కూడా హాస్యభరితంగా ఉండే యుగళ గీతాలు.

**4**

ఎన్ఏటి బానర్ చరిత్ర ముగిసిన తర్వాత రామకృష్ణ సినీ స్టూడియోస్ ప్రారంభ చిత్రం 'తాతమ్మకల' (1974) సినిమాకు భానుమతిగారి పారితోషికం గురించి ఒక కథ చెప్తారు (ఎన్టీఆర్ తీసుకునే పారితోషికం కన్నా ఒక రూపాయి ఎక్కువ అడిగిందట).




బాలకృష్ణ అభిమానులకు ఇది ఆయన తొలి చిత్రంగా గుర్తుంటుంది.

నచ్చనివాళ్లకు, హరికృష్ణ బాలకృష్ణలతో తెలుగు చలన చిత్రరంగంలో నటవారసత్వాన్ని పాదుకొల్పిన వ్యక్తిగా రామారావును తిట్టుకోటానికి అవకాశం కల్పించిన సినిమా కూడా ఇదే.

అంతేకాదు, 'రసాలూరు' రాజేశ్వరరావుగారి పేరు రామారావు సొంత చిత్రాల్లో కనబడ్డం ఇదే మొదటిసారి, ఆఖరిసారి కూడా.

(ఎన్ఏటీ వారి 'సీతారామకళ్యాణం' (1961) లో రావణాసురుడు కైలాసం పెకలించే సన్నివేశం స్వరపరిచింది రాజేశ్వరరావే అంటారు. ఆయన చేసిన వాటి కన్నా వదిలేసినవి ఎక్కువ అన్నపేరు ఊరికే రాలేదు.)

తాతమ్మకల పాటలకొస్తే ఆరు పాటలు కొసరాజు, నాలుగు నారాయణరెడ్డి వ్రాశారు. వీటిలో ప్రాచుర్యం పొందినది 'శనగ పూల రైకదాన జారుపైట చిన్నదాన' అన్న కొసరాజు పాట.

అది ప్రక్కనబెట్టి, మరో కొసరాజు పాట 'కోర మీసం కుర్రోడా కొట్టొచ్చే సొగసోడా' సాహిత్యం చూద్దాం.

స్వర రాజేశ్వరరావు స్వరపరిచిన ఈ పాట పాడిన వారు ఘంటసాల, భానుమతి. అభినయించిన వారు రామారావు, భానుమతి. వీరందరి తారాబలం, స్టార్ పవర్, మళ్లీ ఒక సినిమాలో కనబడడం విశేషమే.

అందరికీ ఆసరికి వయసు కొద్దిగా మీద పడినప్పటికీ సినీ జీవులకు ఇది ఒక అద్భుత సమావేశమే.

'మల్లీశ్వరి' (1951) తీసే రోజుల్లో బి.ఎన్. రెడ్డిగారు భానుమతి-రామారావుల జోడి ఎంత అందమైనదో అని మురిసిపోయే వారట. 'బొబ్బిలియుద్ధం' (1964)లో ప్రౌఢవయఃపరిపాకంలోని రంగరాయమల్ల



*కోరమీసం కుర్రోడా కొట్టచ్చే సొగసోడా! ॥కోర॥*
*కత్తెర జులపాలోడా కాయరంగు పంచోడ*
*ఏమయ్యో చూడ కళ్లు చాలవయ్య నీ సోకూ*
*నీ చుక్కలాంటి చక్కదనం దిష్టితగిలిపొయ్యేను*
*చూడ కళ్లు చాలవయ్య నీ సోకూ*

*పసుపుకొమ్ము చాయదాన! పల్లదనపు వయసుదాన*
*పచ్చల కమ్మలదానా! బాడీ బందులదానా*
*ఓశమ్మీ గుబులు గుబులు గున్నాదె ఇయ్యాలా*
*నీ చక్కిలిగింతలు పెట్టే జాణతనం చూస్తుంటే*
*గుబులు గుబులుగున్నాదె ఇయ్యాల*

*మగసిరి ఆసామిగ నువ్ మేడిబట్టి దున్నుతుంటె*
*ఏటేటా ఒక యకరం ఇబ్బడిగా కలుపుతుంటే ॥మగ॥*
*సారా మగాడా అని నే వాటేసుకోవాలి*
*వెచ్చదనం ముంచుకొచ్చి వళ్లు పులకరించాలి ॥చూడ॥*

*ఏటిగట్టు మీద నువ్వు ఎగురుకుంటు రావాలి*
*నే తూరుపోత పోస్తుంటే తోడుగ నువ్ నిలవాలి ॥ఏటి॥*

*నే సద్దిమూట విప్పితే నువ్ సరసన కూర్చోవాలి*
*ముద్దముద్దకూ నిన్ను ముద్దుబెట్టుకోవాలి ॥గుబులు॥*

*ఎంతటి ఉబలాటమున్న వెనకముందుచూడాలి*
*గజ్జెల గుర్రాన్ని కాస్త కళ్లెమేసి పట్టాలి ॥ఎంతటి॥*
*వేళగాని వేళ యిది అటూయిటూ జనముందీ*
*సరసానికి లోగిలుంది దారిలోన బేరమేంది ॥చూడ॥*

*నీ ఓరగంటి చూపులోనా కొంటెతనం కులకుతుంటే*
*వుల్లిపొర కొత్తచీర వొంటిమీద నిలవకుంటే ॥నీ॥*

*పచ్చిపచ్చిగా యేదో పిచ్చిరేగుతున్నాదీ*
*పగలూ రేయనకుండా పురుగు తొలుస్తున్నాది*
*గుబులు గుబులు గున్నాదె ఇయ్యాల ॥కోర॥*

మాంబలుగా రామారావును, భానుమతిని చూసిన వారు ఎవరూ మర్చిపోలేరు.

ఆ తర్వాత మరో పదేళ్లకు వచ్చిన కోరమీసం కుర్రోడా పాటలో నడివయసులోని, ఒకరంటే ఒకరికి వ్యామోహం ఇసుమంతయినా తగ్గని, అందమైన రైతు జంటగా ఈ ఇద్దరు మహాతారలు కన్నులపండుగే చేస్తారు.

ఇక గాయనీగాయకులుగా భానుమతి ఘంటసాలల స్థాయి గురించి చెప్పనక్కర్లేదు.

ఈ దిగ్గజాలు కలిసి పనిచేసిన ఆఖరు సినిమా ఇదే అయి ఉండాలి (తాతమ్మకల విడుదలకు ముందే తొందరపడి గంధర్వలోకాలకు పయనమైపోయారు ఘంటసాల).

తన కలాన్ని కదం తొక్కించి కొంటెదనం,

మోటుదనం, వెంపర్లాడిపోయే శృంగారం, పల్లెదనపు పచ్చదనం పచ్చిదనం రంగరించి ఈ పాట రాశారు కొసరాజు. తనకు అలవాటులేని శైలిలో, యాసలో భానుమతి పాడటం కూడా తమాషాగానే ఉంటుంది.

శనగపూల రైకాదానా పాటలో లాగానే ఈ పాటలో కూడా శృంగారం కొద్దిగా శృతిమించిన తీరు కనిపిస్తుంది. అప్పుడెప్పుడో 'ఆడుతు పాడుతు' వ్రాసిన రోజుల్లో ఆ పాటలో శృంగారం కొంత కలిపానని కొసరాజు చెప్పుకున్నారు. ఆ పాటలో శృంగారం సుని శితం సున్నితం. ఆమాత్రం కూడా కొసరాజు ఇతర పాటల్లో శృంగారస్పర్శ కనబడేదికాదు అప్పట్లో.

ఈ పాటలకు వచ్చేసరికి మారుతున్న పరి స్థితులు పాటల్లో ఎటువంటి మార్పులు తీసుకు వచ్చాయో తెలుస్తుంది.

## 5




రామారావు నిర్మించిన చిత్రాల్లో అత్యధికంగా తొమ్మిది సినిమాలకు సంగీతం అందించిన వారు టి.వి. రాజు. ఆయన తర్వాత ఎక్కువ సినిమాలు చేసింది పెండ్యాల (ఆరు సినిమాలు).

1971లో వచ్చిన శ్రీకృష్ణ సత్య తర్వాత మళ్లీ 1976లో 'వేములవాడ భీమకవి'తో మొదలుపెట్టి 1979 వరకు రామకృష్ణ సినీ స్టూడియోస్ సినిమాలకు ఉత్తమ సంగీతం అందించారు పెండ్యాల. 'దాన వీర శూర కర్ణ', 'చాణక్య చంద్రగుప్త' మొదలైన సినిమాలు ఈ సమయంలోనే వచ్చాయి. 1976 కొచ్చేసరికి సంగీతం లో సాహిత్యంలో ప్రమాణాలు పడిపోయినా, అంతకు పదిహేనేళ్ల క్రితం తాను చేసిన అజరామరమైన సంగీతం స్థాయికి తగ్గకుండా ఉంటాయి రామారావు సినిమాలకు చివరి సంవత్సరాల్లో పెండ్యాల చేసిన పాటలు.

వేములవాడ భీమకవిలోని పాటలు ఆనాడు పెద్దగా ప్రేక్షకాదరణకు నోచుకోలేదు. అయినా ఈ రోజు వింటే అన్నీ అత్యంత మధురంగా ఉంటాయి. అంతేకాదు, ఈ సినిమాలో ఆసరికే దినదిన వర్ధమా నంగా బలం పుంజుకుంటున్న బాలసుబ్రహ్మణ్యం పాడలేదు. అయినా ఏ లోటూ తెలియనివ్వకుండా పెండ్యాల ఇంత మంచి పాటలు చేశారంటే కూడా ఆశ్చర్యం కలుగుతుంది.

రచన విషయానికొస్తే వేములవాడ భీమకవి సినిమాకు చాలాకాలానికి సముద్రాల జూనియర్ రెండు పాటలు వ్రాశారు. మిగతా ఆరు పాటలు కొసరాజు వ్రాశారు.

వీటిలో గానకోకిల సుశీలకు మూడు సోలోలు- సైరా మగాడా, చందమామ నీతోటి పందెం వేసి, చిలుకల కొలికినిరా - ఉండటం ఒక విశేషమైతే, సుశీల బృందంతో పాటు 'లేరా లేరా నిద్ర లేరా' అన్న బుర్ర కథ కూడా పాడటం మరింత విశేషం.

'అనుకుంటున్నాను నేను అనుకుంటున్నాను' అన్న మరో చక్కని యుగళం రామకృష్ణతో కలిసి సుశీల పాడారు. ఘంటసాల బాలుల ఆసరా లేకుండా ప్రధాన గాయనిగా ఇన్ని వైవిధ్యమైన పాటలు పాడే అవకాశం సుశీలకు ఈ సినిమాలో కలిగింది.

ఇవన్నీ కాకుండా ఈ సినిమాకు కొసరాజు వ్రాసిన అరుదైన యక్షగానం 'కళింగ గంగు' యక్షగానం పూర్తి పాఠం ఇక్కడ ఇస్తున్నాను చూడండి.

నవరాత్రి సినిమాలోని వీధిభాగవతానికి ఈ యక్షగానానికి మధ్య సాహిత్యపరంగా సంగీతపరంగా స్పష్టమైన తేడా కనబడుతుంది.

ప్రభువుల పట్టాభిషేక మహోత్సవ సందర్భముగా మేము ప్రదర్శించబోవు రాజా కళింగగంగు యక్షగానమ్మునకు కథాక్రమంబెట్టిదనిన-

రాజూ వెడలె సభకూ కళింగ గంగు యువరాజూ వెడలె
తళతళమని డాల్ కత్తులు మెరయగ-కత్తులు మెరయగ
ధగధగమని భుజకీర్తులు మెలయగ-కీర్తులు మెలయగ
వీరాధివీర శూరాధిశూర జగనొబ్బగండ
తలగొట్టు గండ... యువరాజూ వెడలె సభకూ

ఇవ్విధమ్మున తత్ కథాక్రమము సాగుతుండగా బాధలతో ఆక్రోశించే ప్రజాప్రతినిధిగా ఒక పేదరాలు, జవరాలు, ముగ్ధరాలు యువరాజు దర్శనార్థమై ఏతెంచు తెరంబెట్టిదనిన-

నేనే వచ్చితి సభకూ
తద్దిమింధితమితకిట నేనే వచ్చితి సభకూ
అరుణారుణ పద్మాయ తాక్షిణీ
అరుణారుణ పద్మాయతాక్షినీ అలివేణినీ ఆవేశరూపిణిని
కార్మిక కర్షక శక్తిని నవభారత నిర్మాతను
ప్రజారక్షణకు దీక్ష వహించిన దీనబాంధవిని
నేనే- నేనే వచ్చితి సభకూ

నీతోడు నను నమ్మవే
ఓ చెలియా జోడై నే వుందునే ॥ఓ॥
ఓ చెలియా! ఓ లలనా! ఓ మగువా! ఓ భామా! ॥నీ॥

మిన్నూ మన్నూ ఏకమైనగానీ
మింటిచుక్కలు నేల రాలినగానీ
నీ అండగ నే నిలుస్తా నీ కోరిక నే తీరుస్తా
ఓ చెలియా! ఓ లలనా! ఓ మగువా! ఓ భామా! ॥నీ॥

మేడిపట్టగలవా నాగటి చాలుగొట్టగలవా - ఓరయ్యో
మేడిపట్టగలవా నాగలి చాలుగొట్టగలవా
పైరువేసి పండించి భార్యకూ కూడుబెట్టగలవా
కూడు బెట్టగలవా

మేడిపట్టగలనే నాగలి చాలుగొట్టగలనే - ఓ లలనా
మేడిపట్టగలనే నాగటి చాలుగొట్టగలనే
వండిన వంటను పదిమందికి నే పంచిపెట్టగలనే
పంచిపెట్టగలనే

శోక మార్పగలవా తల్లుల బాధ తీర్పగలవా- నువ్వా
శోక మార్పగలవా తల్లుల బాధ తీర్పగలవా
హింసలు పెట్టే ప్రజాద్రోహులకు బుద్ధి చెప్పగలా
బుద్ధి చెప్పగలవా

శోకమార్పగలనే తల్లుల బాధ తీర్చగలనే - నేనూ
శోక మార్పగలనే తల్లుల బాధ తీర్పగలనే
కత్తికి కండగ చీల్చి ద్రోహులకు బుద్ధి చెప్పగలనే
పేదల బ్రతుకు మార్పగలనే

రాయగంగును నేనేరా! మీ పాలిట యముణ్ణి నేనేరా
రాయగంగును నేనేరా మీ పాలిట యముణ్ణి నేనేరా

కన్నుల నిప్పులు కురిపిస్తా కాదను వాళ్లను వధిస్తా
దిక్కుమాలి జనం జేలుకొట్టగా ఈ దేశాన్ని ఏలేస్తా
రాయగంగును రాయ గంగును రాయ గంగును నేనేరా

అయితే ఇతివృత్తం పురాణగాథ కాకుండా ఒక సమకాలీన కథ ఉండటం, మేడి పట్టడం నాగలి చాలు కొట్టడం వంటి రైతువారీ విషయాల ప్రస్తావన, చెట్టు లెక్కగలవా పుట్టలెక్కగలవా పద్ధతిలో సాగే సాహిత్యం, యక్షగానాన్ని కొత్త శైలిలో చూపిస్తాయి.

మాధవపెద్ది తులసీదాస్ మొదలైనవారు స్ఫూర్తి వంతంగా రక్తికట్టేలా గానం చేసి కొసరాజు పాటకు పెండ్యాల వరసకు పూర్తి న్యాయం చేశారు.

ఈ సినిమా తర్వాత చివరిసారిగా బ్రహ్మంగారి చరిత్ర సినిమాకి కొసరాజు వ్రాయటం జరిగింది.

రామరావు స్వంత సంస్థలతో కొసరాజు భాగ స్వామ్యానికి ఒక క్లైమాక్స్‌లాగా 1984లో వచ్చిన 'శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర' అద్భుత మైన భరతవాక్యం అందించింది. అందులోని బ్రహ్మం గారి తత్వాలు అన్నీ కొసరాజు లేఖిని అందించినవే అని ముందే చెప్పుకున్నాం. ❁

UNDAVALLI CONSTRUCTIONS

# PAY 10% NOW

# 0% INTEREST TILL POSSESSION

**668 LUXURY APARTMENTS**

~~2 Bhk~~, 3 Bhk, 4 Bhk & 4 Bhk Duplex from 1200 SFT – 4160 SFT LUXURY FLATS

APRERA APPROVED



## JUST A FEW MINUTES DRIVE FROM VIJAYAWADA AND AP SECRETARIAT

Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics / Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports









Design By CREATIVE ETHICS.COM +919032932953 (INDIA)

SRIVALLI PRAVAS
*Your Heaven on Earth*

# LETS YOUR DREAMS COME TRUE

## on VJA - GNT National Highway at KAZA TOLL PLAZA

Bank Loans Available

+1 314 256 9132 (USA) 88 99 11 8888 (INDIA) sales@ucpl.io www.ucpl.io